ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

సోమవారం 13 జూలై 2026 | సంపుటి: 28 సంచిక: 99
Monday 13 July 2026 | Vol.No 28 Issue No .99
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## కొత్త ఓటర్లకు జుజ కొత్త రూల్.. తల్లిదండ్రుల SIR వివరాలు తప్పనిసరి!




హైదరాబాద్ జూలై 12 (విజన్ ఆంధ్ర) కొత్త ఓటర్ల నమోదుపై ఎన్నికల సంఘం (EC) కీలక నిర్ణయం తీసుకుంది. మొదటిసారి ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసేవారు ఫారం-6తో పాటు తల్లిదండ్రుల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) వివరాలను కూడా తప్పనిసరిగా సమర్పించాలని కొత్త రూల్ తీసుకొచ్చింది. ఈ నిబంధన ప్రస్తుతం SIR ప్రక్రియలో ఉన్న ఓటర్లకే కాకుండా, కొత్తగా ఓటరు లిస్టులో పేరు నమోదు చేసుకునే వారందరికీ వర్తిస్తుందని ఈసీ అధికారులు తెలిపారు. గత ఏడాది బీహార్‌లో ప్రారంభించిన SIR కార్యక్రమంలో ఈ విధానాన్ని అమలు చేశారు. ఇప్పుడు ఆన్‌లైన్‌లో ఓటరు నమోదు చేసుకునే ముందు పేరెంట్స్ వివరాలు ఇవ్వడం తప్పనిసరి చేశారు. అయితే ఫారం-6లో ఎలాంటి మార్పులు చేయలేదని, పరిపాలనా ఆదేశాల ద్వారా మాత్రమే ఈ నిబంధనను అమల్లోకి తీసుకొచ్చామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే.. SIR ప్రక్రియపై వచ్చిన విమర్శలను కూడా ఎన్నికల సంఘం ఖండించింది. నకిలీ ఓటర్లు, మరణించిన వారు, వేరే ప్రాంతాలకు వెళ్లిపోయిన వారు, విదేశాల్లో స్థిరపడిన వారు వంటి అనర్హులను జాబితా నుంచి తొలగించి, అర్హులైన భారతీయ పౌరుల పేర్లు మాత్రమే ఓటరు జాబితాలో ఉండేలా చేయడమే సర్ లక్ష్యమని తెలిపింది. పశ్చిమ బెంగాల్‌లో మైనారిటీ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని తొలగించారన్న ఆరోపణలను కూడా ఈసీ తోసిపుచ్చింది. ఎవరైనా తమ పేరు తొలగించారని భావిస్తే అభ్యంతరం చెప్పే అవకాశం కల్పిస్తున్నామని తెలిపింది. ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, పక్షపాతం లేకుండా జరుగుతోందని స్పష్టం చేసింది.





హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియం ప్రాంగణంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు.
హైదరాబాద్ జూలై 12 (విజన్ ఆంధ్ర):



## వచ్చేస్తోంది బుల్లెట్ ట్రైన్.. హైదరాబాద్‌కు 3 కొత్త కారిడార్లు..

### తొలి సర్వీస్ ఎక్కడి నుంచి ఎక్కడికంటే?

- 2027 ఆగస్టు 15 నుంచి దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్
- సూరత్-బిలిమోరా మార్గంలో మొదటి సర్వీస్ ప్రారంభం
- హైదరాబాద్ కేంద్రంగా మూడు కొత్త బుల్లెట్ ట్రైన్ కారిడార్లు
- ముంబై-అహ్మదాబాద్ ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తి
- తెలంగాణలో పలు రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ

హైదరాబాద్ జూలై 12 (విజన్ ఆంధ్ర) : భారతదేశ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ సేవలు 2027 ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్నాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ (ఎంఏహెచ్ఎస్ఆర్) కారిడార్‌లో భాగంగా సూరత్-బిలిమోరా మధ్య తొలి సర్వీసును నడపనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ మార్గం దేశంలోనే మొట్టమొదటి హై-స్పీడ్ రైలు మార్గంగా నిలవనుంది. 508 కిలోమీటర్ల పొడవైన ముంబై-అహ్మదాబాద్ కారిడార్‌ను దశలవారీగా ప్రారంభిస్తారు. సూరత్-బిలిమోరా సెక్షన్ ప్రారంభమైన మిగతా 2లో..



## '105 నియోజకవర్గాల్లో పార్టీ జెండా ఎగురవేశాం. పేరు మార్చమంటే అన్యాయం'

హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేనకు గుర్తింపు ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆ పార్టీ కోరింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ రక్షణ సేన ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ లేఖ రాశారు. పార్టీ రిజిస్ట్రేషన్‌ను వ్యతిరేకిస్తూ వచ్చిన వెయ్యి అభ్యంతరాలను తమకు పంపాలని కోరారు. అభ్యంతరాల కాపీలు ఇవ్వకుండా సమాధానం ఎలా చెప్పగలమని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం తొలుత కేటాయించిన పేరుతోనే 105 నియోజకవర్గాల్లో పార్టీ జెండాలు ఎగురవేశామని.. ఇప్పుడు పేరు మార్చమంటే అన్యాయమన్నారు. తెలంగాణలో ఒకే రకమైన పేర్లతో పలు పార్టీలకు గుర్తింపు ఇచ్చారని.. రక్షణ సేనపైనే అభ్యంతరాలు ఎందుకని ప్రశ్నించారు. అభ్యంతరాలను పరిశీలించి, సమాధానం ఇచ్చేందుకు తగిన సమయం ఇచ్చాకే వ్యక్తిగత విచారణకు పిలవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 సెక్షన్ 29ఏ కింద తమ పార్టీ దరఖాస్తును పరిశీలించి ఆమోదించాలని కోరారు.

## డ్రగ్స్ యుద్ధం ముమ్మరం..

### రద్దీ ప్రాంతాల్లో ఎల్ఈడీ వాహనాలతో వినూత్న ప్రచారం

హైదరాబాద్ జూలై 12 (విజన్ ఆంధ్ర) : యువత భవిష్యత్తును చిదిమేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపేందుకు డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగర పోలీసులు వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. సోషల్ మీడియాకే పరిమితం కాకుండా నేరుగా ప్రజల వద్దకే వెళ్లి అవగాహన కల్పించేందుకు ఎల్ఈడీ డిస్‌ప్లే వాహనాలతో వినూత్న ప్రచారం చేస్తున్నారు. నగరంలోని రామగోపాల్‌పేట, నల్లగుట్ట, ఎం.ఎస్. మఖ్తా, లేక్ వ్యూ, సచివాలయం పరిధిలోని కీలక ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు నేతృత్వంలోని పోలీసు బృందం రద్దీ ప్రాంతాలను ఎంచుకుని ఈ సామాజిక ప్రచారాన్ని బలోపేతం చేస్తోంది.

#### పిల్లల కదలికలపై నిఘా ఉంచాలి

ఈ ప్రచారంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్లు, బస్ స్టాప్‌ల వద్ద ఎల్ఈడీ డిజిటల్ వాహనాలను ఏర్పాటు చేశారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, అవి జీవితాలను ఎలా ధ్వంసం చేస్తాయో వివరించే




ప్రభావవంతమైన వీడియోలు, ప్రకటనలను ఈ వాహనాల ద్వారా ప్రదర్శించారు. విద్యార్థులు, నిత్యం ప్రయాణించే కూలీలు, ఉద్యోగులు అందరికీ ఈ సందేశం చేరేలా డిజిటల్ ప్రదర్శనలతో పాటు కాలనీలు, పార్కులు, విద్యాసంస్థల్లో పెద్ద ఎత్తున కరపత్రాల మిగతా 2లో..

## అదుపులో షాబాద్ ఘటన నిందితుడు?

హైదరాబాద్: షాబాద్ హత్యల కేసులో నిందితుడు రాజ్‌కుమార్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో అదుపులో తీసుకున్నట్లు సమాచారం. చేగూరు నుంచి లిఫ్ట్ అడిగి తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ వరకు వెళ్ళిన రాజ్ కుమార్.. పోలీస్ కానిస్టేబుల్‌తో టిఫిన్ ఎక్కడ దొరుకుతుందని అడిగినట్లు తెలుస్తోంది. రాజ్ కుమార్‌పై కానిస్టేబుల్‌కు అనుమానం రాగానే పారిపోయేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. పోలీసులు వెంబడించి పట్టుకున్నట్లు సమాచారం. అయితే, రాజ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు జరుగుతున్న ప్రచారంపై చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతం మాట్లాడుతూ.. ఆరుగురు హత్య కేసులో దర్యాప్తు వేగవంతం చేశామని.. నిందితుడు కోసం మొత్తం తొమ్మిది బృందాలతో గాలిస్తున్నామన్నారు. చేగూరు రైల్వే ట్రాక్ దాటి అడవి ప్రాంతంలో రాజ్ కుమార్ వెళ్లినట్లు సమాచారం. రాజ్ కుమార్ తన మొబైల్ ఫోన్ శుక్రవారం రాత్రి 11:47 స్విచ్ ఆఫ్ చేసినట్లు



గుర్తించారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని రాజ్ కుమార్ కోసం రైల్వే పోలీస్, ట్రాకింగ్, హ్యూమన్ ఇన్వెస్టిగేషన్, టెక్నికల్ బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు. పోక్సో కేసులో నిందితుడైన రాజ్‌కుమార్ వరుసబెట్టి ఆరుగుర్ని అతి కిరాతకంగా హత్య చేశాడు. తనపై ఫిర్యాదు చేసిన బాలిక, ఆమె తల్లి, నానమ్మను మట్టుబెట్టిన ఈ రాక్షసుడు, వారికి మద్దతుగా నిలిచిందనే కోపంతో కట్టుకున్న భార్యను, అభం శుభం తెలియని ఇద్దరు కొడుకుల్నీ కడతేర్చాడు. శుక్రవారం అర్ధరాత్రి ఈ హత్యాకాండ చోటు చేసుకోగా, శనివారం ఉదయం ఈ ఘోరం సంచలనం సృష్టించింది.



## హర్మూజ్ జలసంధిలో నౌకపై ఇరాన్ దాడి..

### 10 మంది భారతీయులు సేఫ్, ఒకరి గల్లంతు!

- గల్లంతయిన భారతీయుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం
- ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన భారత ప్రభుత్వం
- ఉద్రిక్తతలు తగ్గించి, శాంతిని నెలకొల్పాలని భారత్ పిలుపు

టెహ్రాన్, జూలై 12 (విజన్ ఆంధ్ర) : పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఒమన్ తీరంలోని హోర్ముజ్ జలసంధిలో సైప్రస్ జెండాతో ప్రయాణిస్తున్న జీఎఫ్ఎస్ గెలాక్సీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్ దాడి చేసింది. ఈ ఘటనలో నౌకలో ఉన్న 11 మంది భారత సిబ్బందిలో ఒకరు గల్లంతయ్యారని, మిగిలిన 10 మందిని సురక్షితంగా కాపాడామని భారత విదేశాంగ శాఖ ధృవీకరించింది. దాడి తర్వాత నౌకలో మంటలు చెలరేగి భారీగా దెబ్బతినడంతో సిబ్బంది ప్రాణాలతో బయటపడేందుకు నౌకను మిగతా 2లో..

## పవన్ కల్యాణ్ కుడి భుజానికి విజయవంతంగా ఆర్థ్రోస్కోపిక్ సర్జరీ పూర్తి

- ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని, వేగంగా కోలుకుంటున్నారని వెల్లడి
- పూర్తిగా కోలుకుని భుజం సాధారణ స్థితికి రావడానికి 4 నెలల సమయం
- ప్రముఖ వైద్యుడు డాక్టర్ దిన్‌షా పర్దీవాలా ఆధ్వర్యంలో శస్త్రచికిత్స



ముంబై జూలై 12 (విజన్ ఆంధ్ర) : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రి యాజమాన్యం అధికారికంగా ఒక ప్రత్యేక హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది. ఆయన కుడి భుజానికి జరిగిన శస్త్రచికిత్స విజయవంతమైందని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, వేగంగా కోలుకుంటున్నారని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆసుపత్రి ఆర్థ్రోస్కోపీ అండ్ షోల్డర్ సర్వీస్ డైరెక్టర్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ దిన్‌షా పార్దీవాలా ఆదివారం (జూలై 12) ఈ ప్రకటన జారీ చేశారు. వైద్య బులెటిన్ ప్రకారం, పవన్ కల్యాణ్ కుడి భుజంలోని 'రొటేటర్ కఫ్'కు తీవ్రమైన గాయమైంది. భుజంలోని సుప్రాస్పినేటస్, ఇన్‌ఫ్రాస్పినేటస్ అనే కండర బంధనాలు (టెండన్స్) అధికంగా చిరిగిపోవడంతో పాటు, గ్రేటర్ ట్యూబరోసిటీ ఎముక వద్ద ఫ్రాక్చర్ కూడా అయినట్లు నిర్ధారణ మిగతా 2లో..

## ముంబై ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

- భుజానికి మూడున్నర గంటల పాటు ఆపరేషన్ జరిగిందని వెల్లడి
- పవన్‌కు మూడు వారాల పూర్తి విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు
- ప్రజల మధ్యలో ఉన్నప్పుడు ఒత్తిడి కారణంగానే పవన్‌కు గాయమైందని వెల్లడి



ముంబై జూలై 12 (విజన్ ఆంధ్ర) : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో భుజానికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఆదివారం ఆయన ముంబై వెళ్లి ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. అనంతరం మిగతా 2లో..



## ముగిసిన ఎస్.జానకి అంత్యక్రియలు..

### అనంతలోకాలకు గానకోకిల

- మైసూరులో ప్రభుత్వ లాంఛనాలతో ఎస్. జానకి అంత్యక్రియలు
- హెచ్‌డీ కోటె తాలూకాలోని ఫామ్‌హౌస్‌లో ముగిసిన అంతిమ సంస్కారాలు
- మహారాజా కాలేజీ గ్రౌండ్స్‌లో పార్థివదేహానికి నివాళులర్పించిన ప్రముఖులు
- వేలాదిగా తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికిన అభిమానులు

ప్రముఖ గాయని, 'గాన కోకిల' ఎస్. జానకి అంతిమ యాత్ర ముగిసింది. ఆదివారం ఆమె అంత్యక్రియలు కర్ణాటక ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో జరిగాయి. మైసూరు జిల్లా హెచ్‌డీ కోటె తాలూకాలోని ఆమె వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యులు, అభిమానుల అశ్రునయనాల మధ్య తుది మిగతా 2లో..

## డ్రగ్స్ యుద్ధం ముమ్మరం..

పంపిణీ, పోస్టర్ల ఏర్పాటు చేపట్టారు. అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా ఉంచడంలో పౌరుల పాత్ర ఎంత కీలకమో పోలీసులు ఈ సందర్భంగా వివరిస్తున్నారు. ముఖ్యంగా సచివాలయం వంటి పరిపాలనా కేంద్రాల వద్ద సాయంత్రం వేళల్లో ప్రత్యేక ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే ఉద్యోగులు, ప్రయాణికులను సైతం చైతన్యపరచడమే దీని ముఖ్య ఉద్దేశం. నివారణకు అవగాహనే మొదటి మెట్టు అని, సమాజంలో బలమైన ప్రతిఘటన ఉన్నప్పుడే డ్రగ్స్ మహమ్మారిని అడ్డుకోగలమని ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో పోలీసులు చేస్తున్న ఈ కృషి పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. యువత పెడదారి పడుతున్న ప్రస్తుత తరుణంలో తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని పోలీసులు కోరుతున్నారు.

వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం

మాదకద్రవ్యాల సరఫరా లేదా వాడకానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని ఈగల్ ఫోర్స్ విజ్ఞప్తి చేసింది. ఇందుకోసం 1908 టోల్ ఫ్రీ నంబర్‌తో పాటు, 87126 71111 వాట్సాప్ నంబర్‌ను, ౯ంఋఎఝఋశీ-ఝఎవ్ంజూశీశ్రీఅఎవ.స్త్రశీజ.ఆఅ ఈమెయిల్ ఐడీని అందుబాటులోకి తెచ్చారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని, నమ్మదగిన సమాచారం ఇచ్చిన వారికి తగిన బహుమతులు కూడా అందజేస్తామని పోలీసులు ప్రకటించారు. డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, యువతను ఈ వ్యసనాల నుంచి కాపాడటమే తమ ప్రాధాన్యతని పోలీసులు పునరుద్ఘాటించారు.

## వచ్చేస్తోంది బుల్లెట్ ట్రైన్.. హైదరాబాద్‌కు 3 కొత్త కారిడార్లు..

తర్వాత, మిగిలిన మార్గాలైన వాపి-సూరత్, వాపి-అహ్మదాబాద్, అహ్మదాబాద్-థానే, చివరగా పూర్తిస్థాయిలో అహ్మదాబాద్-ముంబై మార్గాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు పనులు ఇప్పటికే దాదాపు 80 శాతం పూర్తయ్యాయని, నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకునేందుకు నిర్మాణం శరవేగంగా జరుగుతోందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టు రెండు ఆర్థిక రాజధానుల మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడమే కాకుండా, కారిడార్ వెంబడి ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుందని భావిస్తున్నారు. ఈ సందర్భంగా దేశంలో హై-స్పీడ్ రైల్వే నెట్‌వర్క్‌ను విస్తరించే ప్రణాళికలను కూడా వైష్ణవ్ వెల్లడించారు. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా మూడు కొత్త బుల్లెట్ ట్రైన్ కారిడార్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. పుణె-హైదరాబాద్, హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు మార్గాలు ఇందులో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు దక్షిణాది రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని పెంచుతాయి. వీటితో పాటు హైదరాబాద్-ముంబై మధ్య కూడా మరో హై-స్పీడ్ రైలు మార్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ నగరానికి మూడు హై-స్పీడ్ బుల్లెట్ రైలు కారిడార్లను కేటాయించారు. ఇవి నగరం రూపురేఖలను పూర్తిగా మారుస్తాయి" అని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ నెట్‌వర్క్ తెలంగాణలోని అనేక జిల్లాల మీదుగా ప్రయాణిస్తూ, రాష్ట్రంలో కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని తెలిపారు. ఇదే సమయంలో 'నవ్-నిర్మాణ్' కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 261 రైల్వే స్టేషన్లను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో సికింద్రాబాద్, బేగంపేట్, హైటెక్ సిటీ వంటి కీలక స్టేషన్లను ఈ పథకం కింద ఆధునికీకరిస్తున్నట్లు ఆయన వివరించారు.

## హర్మూజ్ జలసంధిలో నౌకపై ఇరాన్ దాడి..


విడిచిపెట్టినట్లు తెలుస్తోంది. ఈ దాడిని భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. "ఒమన్ తీరంలో జీఎఫ్ఎస్ గెలాక్సీ వాణిజ్య నౌకపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం. నౌకలోని 11 మంది భారతీయులలో 10 మందిని రక్షించగా, ఒకరు గల్లంతయ్యారు" అని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. గల్లంతైన భారతీయుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటోందని తెలిపింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడులు ఆందోళనకరమని, ఉద్రిక్తతలను తక్షణమే తగ్గించాలని భారత్ పిలుపునిచ్చింది. ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం జరుగుతున్న చర్చలను ముగించి, దౌత్యపరమైన పరిష్కారం కనుగొనాలని భారత్ సూచించింది. అంతర్జాతీయ చట్టాల ప్రకారం వాణిజ్య నౌకలు, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోరాదని, అంతర్జాతీయ జలాల్లో స్వేచ్ఛాయుత వాణిజ్యం, రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఉండరాదని స్పష్టం చేసింది. మరోవైపు నౌక అనధికార మార్గంలో ప్రయాణించడం వల్లే దారి మళ్లించే చర్యగా దాడి చేశామని ఇరాన్ తన చర్యను సమర్థించుకుంది. ఈ ఘటన తర్వాత హోర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దీనికి ప్రతిస్పందనగా, అమెరికా ఇరాన్‌పై కొత్తగా మూడుసార్లు దాడులు ప్రారంభించింది. నౌకపై దాడి తర్వాత ఒక సిబ్బంది గల్లంతైనట్లు, నౌక ప్రయాణాన్ని కొనసాగించలేని విధంగా దెబ్బతిన్నట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ధ్రువీకరించింది. "ఇప్పటికే పలు దాడులకు పాల్పడిన ఇరాన్‌కు మరో అవకాశం ఇచ్చినా నిబంధనలను ఉల్లంఘించింది. అందుకే, పౌర నావికులపై దాడి చేసే ఇరాన్ సామర్థ్యాన్ని దెబ్బతీసేలా భారీ మూల్యం చెల్లించేలా చేస్తున్నాం" అని యూఎస్ సెంట్రల్ కమాండ్ హెచ్చరించింది. ఇరాన్, ఒమన్ విదేశాంగ మంత్రులు సమావేశమైన మరుసటి రోజే ఈ దాడి జరగడం, ఇరుపక్షాల మధ్య దాడులు, ప్రతిదాడులు పెరగడం మధ్యప్రాచ్యంలో శాంతి ప్రయత్నాలకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది.

## ముగిసిన ఎస్.జానకి అంత్యక్రియలు..

### అనంతలోకాలకు గానకోకిల

సంస్కారాలు నిర్వహించారు. జానకమ్మ మనవరాలు అప్సర వైద్యుల తుది కర్మలు జరిపించారు. అంతకుముందు, జానకమ్మ పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం మైసూరులోని మహారాజా కాలేజీ గ్రౌండ్స్‌లో ఉంచారు. తమ అభిమాన గాయనిని కడసారి చూసేందుకు అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖులు వేలాదిగా తరలివచ్చారు. భారతీయ సంగీతానికి ఆమె చేసిన సేవలను గౌరవిస్తూ, పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు. వయో సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న 88 ఏళ్ల జానకి, శనివారం మైసూరులోని అపోలో ఆసుపత్రిలో గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆరు దశాబ్దాలకు పైగా సాగిన తన అద్భుత ప్రస్థానంలో తెలుగు, తమిళం, కన్నడ సహా 20కి పైగా భాషల్లో 48,000కు పైగా పాటలు పాడి ఆమె చరిత్ర సృష్టించారు. ఆమె విశిష్ట గాత్రానికి నాలుగు జాతీయ పురస్కారాలు కూడా లభించాయి. జానకి మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సంగీత దర్శకుడు ఇళయరాజా సహా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె భౌతికంగా దూరమైనా, తన గాత్రంతో ఎప్పటికీ జీవించే ఉంటారని అభిమానులు భావోద్వేగానికి గురయ్యారు.

## 29 ఏళ్ల తర్వాత కలిసిన రామకృష్ణ హైస్కూల్ 1997 పదో తరగతి పూర్వ విద్యార్థులు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జులై 13: కూకట్‌పల్లి బాగ్ అమీర్‌లోని రామకృష్ణ హైస్కూల్ 1997 పదో తరగతి (తెలుగు, ఇంగ్లీష్ మీడియం) పూర్వ విద్యార్థులు 29 ఏళ్ల తర్వాత ఆదివారం ఆత్మీయంగా కలుసుకున్నారు. ముందుగా పాఠశాలను సందర్శించి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్న వారు, అనంతరం ఏటీసీ బ్యాంక్వెట్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో తమ గురువులను ఘనంగా సన్మానించారు. పాఠశాల కరెస్పాండెంట్ రామకృష్ణ సార్, మాజీ ప్రిన్సిపాల్ నర్సారెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, అరుణ, నిర్మల, రాజేశ్వరి, శుక్లాదత్త తదితరులు పాల్గొని పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో పరస్పరం సహకరించుకుంటూ సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు.

# ముంబై ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

మీడియాతో మాట్లాడుతూ పవన్ ఆరోగ్య పరిస్థితిని, వైద్యుల సూచనలను వివరించారు.

అభిమానుల తాకిడి వల్లే సమస్య

పవన్ కల్యాణ్ ఎప్పుడూ ప్రజల సేవలోనే ఉంటారని, వారి మధ్యకు వెళ్లినప్పుడు తనను తాను మరిచిపోతారని చంద్రబాబు అన్నారు. "పవన్ ఎక్కడికి వెళ్లినా పెద్ద సంఖ్యలో జనం వస్తారు. ఆ సమయంలో తోపులాట, ఒత్తిడి సర్వసాధారణం. ఈ ఒత్తిడి కారణంగానే ఆయన భుజానికి సమస్య వచ్చింది. ఇది ఈరోజు వచ్చింది కాదు, చాలా కాలంగా ఈ నొప్పితో బాధపడుతున్నారు. చివరకు ఇక్కడికి వచ్చి అత్యుత్తమ వైద్యుల చేత ఆపరేషన్ చేయించుకున్నారు. దాదాపు మూడున్నర గంటల పాటు ఈ ఆపరేషన్ జరిగింది" అని చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం పవన్ వేగంగా కోలుకుంటున్నారని, త్వరలోనే పూర్తి ఆరోగ్యవంతులవుతారనే విశ్వాసం ఉందని చెప్పారు. వైద్యుల సూచన మేరకు పవన్ కల్యాణ్‌కు మూడు వారాల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని చంద్రబాబు పేర్కొన్నారు. ఆ తర్వాత ఫిజియోథెరపీ చేయించుకోవాల్సి ఉంటుందని వివరించారు. "పవన్ రెండో భుజానికి కూడా కొంచెం సమస్య ఉంది. దానికి ప్రస్తుతానికి ఫిజియోథెరపీ, వ్యాయామాలు చేయాలని వైద్యులు సూచించారు. ఆరు నెలల తర్వాత పరిస్థితిని సమీక్షించి, అవసరమైతే తదుపరి చర్యలు తీసుకుంటారు" అని చంద్రబాబు వెల్లడించారు.

జాతీయ అంశాలపై స్పందన

ఈ సందర్భంగా చంద్రబాబు పలు జాతీయ అంశాలపై కూడా మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. "ప్రధాని మోదీ వల్ల ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవం పెరిగింది. ఆయన కేవలం భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడే శక్తివంతమైన నాయకుడు. నేడు ప్రపంచ దేశాలన్నీ ఆర్థిక సమస్యలతో సతమతమవుతుంటే, భారతదేశం మాత్రం స్థిరంగా అధిక వృద్ధి రేటును సాధిస్తోంది. దీనికి కారణం మోదీ నాయకత్వమే. సరైన సమయంలో, సరైన ప్రదేశంలో, సరైన నాయకుడు ఉండటం వల్లే ఇది సాధ్యమవుతోంది. ఆయన నాయకత్వంలో 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందనే పూర్తి విశ్వాసం నాకుంది" అని చంద్రబాబు అన్నారు. వియత్నాం పడవ ప్రమాదంపై మాట్లాడుతూ.. అది చాలా దురదృష్టకరమైన సంఘటన అని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపారు. మృతదేహాలను వెనక్కి తీసుకువస్తున్నామని, అక్కడున్న వారిని సురక్షితంగా వెనక్కి పంపే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఇక ఉత్తరప్రదేశ్ లో అయోధ్య ఘటనపై మాట్లాడుతూ.. ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, విచారణ జరుగుతున్నందున కొంత సమయం వేచి చూడాలన్నారు. పశ్చిమ బెంగాల్‌లో యూసీసీ కమిటీ ఏర్పాటును స్వాగతిస్తూ.. ఒకప్పుడు 'బెంగాల్ ఈరోజు ఆలోచించింది, దేశం రేపు ఆలోచిస్తుంది' అనే వారని, మధ్యలో ఆగిపోయిన ఆలోచన ఇప్పుడు మళ్లీ మొదలైందని, బెంగాల్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు.

రాహుల్ గాంధీ గురించి అడిగిన ప్రశ్నకు, నాయకుల పనితీరును బట్టే ప్రజలు అంచనా వేస్తారని, సమస్యల్లో ఉన్న ప్రజలకు అండగా ఉన్నప్పుడే నాయకులకు విశ్వసనీయత లభిస్తుందని చంద్రబాబు పరోక్షంగా చురకలు అంటించారు. అనంతరం, పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వైద్యుల నివేదికను చంద్రబాబు మీడియాకు అందించారు.

### పవన్ కల్యాణ్ కుడి భుజానికి విజయవంతంగా ఆర్థోస్కోపిక్ సర్జరీ పూర్తి

అయిందని వైద్యులు వివరించారు. ఈ గాయానికి జూలై 11న కోకిలాబెన్ ఆసుపత్రిలో విజయవంతంగా 'ఆర్థ్రోస్కోపిక్ రిపేర్' సర్జరీ నిర్వహించినట్లు డాక్టర్ పార్డీవాలా పేర్కొన్నారు. కీ-హోల్ పద్ధతిలో జరిగిన ఈ ఆపరేషన్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ముగిసిందని, ప్రస్తుతం పవన్ కల్యాణ్ సౌకర్యంగా ఉన్నారని బులెటిన్‌లో తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన కొంతకాలం విశ్రాంతి తీసుకుంటారని, ఆ తర్వాత వైద్యుల పర్యవేక్షణలో ఒక పక్కా ప్రణాళికతో కూడిన 'షోల్డర్ రిహాబిలిటేషన్ ప్రోగ్రామ్' ఉంటుందని వెల్లడించారు. ఈ పునరావాస ప్రక్రియ ద్వారా రాబోయే నాలుగు నెలల్లో ఆయన భుజం పనితీరు తిరిగి పూర్తిగా సాధారణ స్థితికి వస్తుందని అంచనా వేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎంగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై అభిమానులు, జనసేన కార్యకర్తల్లో నెలకొన్న ఆందోళనకు ఈ అధికారిక ప్రకటనతో తెరపడినట్లయింది. ఆయన త్వరగా కోలుకోవాలని పలువురు రాజకీయ ప్రముఖులు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# ఉద్యాన రంగంపై చిన్నచూపా?

### రైతు ఆదాయానికి వెన్నెముకగా నిలవాల్సిన శాఖే ఎందుకు బలహీనంగా ఉంది?

### రాష్ట్ర అవసరాలకు కూడా సరిపోని పండ్లు,కూరగాయల ఉత్పత్తి... ఉద్యాన శాఖ బలోపేతమే శాశ్వత పరిష్కారం



తెలంగాణలో సుమారు ఐదు కోట్ల జనాభా ఉంది. అయితే రాష్ట్రంలో పండుతున్న ఉద్యాన పంటలు, ముఖ్యంగా కూరగాయలు, పండ్ల ఉత్పత్తి రాష్ట్ర అవసరాలను పూర్తిగా తీర్చలేకపోతోంది. ఫలితంగా ప్రతి రోజు పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా కూరగాయలు, పండ్లు దిగుమతి అవుతున్నాయి. దీనివల్ల రాష్ట్ర సంపద ఇతర రాష్ట్రాలకు వెళ్లడమే కాకుండా, తెలంగాణ రైతులు పొందాల్సిన ఆదాయం కూడా బయటకు వెళుతోంది. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చగలిగే రంగాల్లో ఉద్యాన రంగం అత్యంత కీలకమైనది. తక్కువ విస్తీర్ణంలో అధిక ఆదాయం, ఏడాది పొడవునా ఉపాధి, విలువ ఆధారిత పరిశ్రమలు, ఎగుమతుల అవకాశాలు, పోషకాహార భద్రత వంటి అనేక ప్రయోజనాలు ఈ రంగం సొంతం. అయినప్పటికీ తెలంగాణలో ఉద్యాన రంగం తన పూర్తి సామర్థ్యాన్ని ఇంకా అందుకోలేకపోతోంది.

**ఉద్యాన విశ్వవిద్యాలయం ఉంది... నిపుణులు ఉన్నారు... కానీ బలమైన వ్యవస్థ ఎక్కడ?**

రాష్ట్ర విభజన అనంతరం ఏర్పాటైన కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం ద్వారా డిగ్రీ, డిప్లొమా కళాశాలల నుంచి ప్రతి సంవత్సరం వందలాది ఉద్యాన శాస్త్ర నిపుణులు బయటకు వస్తున్నారు. అయితే వీరిలో చాలామందికి ఉద్యాన శాఖలో ఉద్యోగ అవకాశాలు పరిమితంగానే ఉన్నాయి. ఒకవైపు చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు తగ్గుతుండగా, మరోవైపు రైతులకు అవసరమైన సాంకేతిక సేవలు క్షేత్రస్థాయిలో అందడం లేదు. ఈ పరిస్థితి ఉద్యాన రంగ అభివృద్ధిని ప్రభావితం చేస్తోంది.

**జిల్లాలు పెరిగాయి... ఉద్యాన శాఖ మాత్రం అదే స్థాయిలో విస్తరించలేదు**

రాష్ట్రంలో జిల్లాల సంఖ్య పెరిగి పరిపాలన ప్రజలకు మరింత చేరువైంది. కానీ ఉద్యాన శాఖలో అదే స్థాయిలో పోస్టుల పెంపు జరగలేదు. అనేక జిల్లాల్లో సిబ్బంది కొరత కొనసాగుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఉద్యాన అధికారుల పోస్టులు ఖాళీగా ఉండగా, మరికొన్ని చోట్ల అవసరానికి తగిన సిబ్బంది అందుబాటులో లేరు. దీంతో రైతులకు సమయానికి సాంకేతిక సలహాలు, పంటల ప్రణాళిక, తెగుళ్ల నివారణ, ప్రభుత్వ పథకాల అమలు వంటి సేవలు సమర్థవంతంగా అందడం కష్టమవుతోంది.

**అరకొర అధికారులతో ఉద్యానాభివృద్ధి సాధ్యమేనా?**

ప్రస్తుతం తెలంగాణ ఉద్యాన శాఖలో సుమారు 153 మంది ఉద్యాన అధికారులు మాత్రమే ఉన్నారని, వారిలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వారి సంఖ్య ఇంకా తక్కువగా ఉందని అందుబాటులో ఉన్న సమాచారం సూచిస్తోంది. 563 మండలాలకు ఈ సంఖ్య సరిపోదు. ఫలితంగా ఒక్కో అధికారి అనేక మండలాల బాధ్యతలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు నిరంతర సాంకేతిక సేవలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, వ్యాధులు-తెగుళ్ల నియంత్రణ, మార్కెట్ సమాచారాన్ని అందించడం వంటి అంశాలు ప్రభావితమవుతాయి.

రైతు ఆదాయం పెరగాలంటే ఉద్యాన శాఖ బలోపేతం తప్పనిసరి వ్యవసాయంలో పెరుగుతున్న పెట్టుబడులు, వాతావరణ మార్పులు, ధరల అస్థిరత రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతు ఆదాయాన్ని పెంచగలిగే ప్రధాన రంగంగా ఉద్యాన రంగాన్ని ప్రభుత్వం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

**దీనికోసం కొన్ని కీలక చర్యలు అవసరం.**

ఉద్యాన అధికారుల ఖాళీ పోస్టులను తక్షణం భర్తీ చేసి ప్రతి మండలానికి కనీసం ఒక ఉద్యాన అధికారిని అందుబాటులో ఉంచాలి.

ఉద్యాన శాస్త్రం చదివిన యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.

మార్కెట్ అవసరాలకు అనుగుణంగా శాస్త్రీయ క్రాప్ ప్లానింగ్ అమలు చేయాలి.

పండ్లు, కూరగాయలు, పూలు, సుగంధ ద్రవ్యాలకు ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేయాలి.

ఉద్యాన రైతు ఉత్పత్తిదారుల సంస్థలను బలోపేతం చేసి సేకరణ, నిల్వ, మార్కెటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయాలి.

కోల్డ్ స్టోరేజీలు, ప్యాక్ హౌస్‌లు, రైపెనింగ్ చాంబర్లు, రిఫ్రిజిరేటెడ్ రవాణా వంటి మౌలిక వసతులను విస్తరించాలి.

ఉద్యాన ఉత్పత్తులకు రవాణా సబ్సిడీ, ఎగుమతి ప్రోత్సాహకాలు అందించాలి.

పండ్లు, కూరగాయలకు ధర భరోసా లేదా కనీస ధర రక్షణ వ్యవస్థను రూపొందించాలి.

ఉద్యాన పంటలకు ప్రత్యేక పంట బీమా అమలు చేయాలి.

గ్రామీణ ప్రాంతాల్లో ఫుడ్ ప్రాసెసింగ్, విలువ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలి.

ఉద్యాన రంగ స్టార్టప్‌లకు ప్రత్యేక విధానం, ఆర్థిక సహాయం అందించాలి.

సేంద్రియ ఉద్యాన సాగు, పట్టణ మిద్దె తోటల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి.

**ఉద్యాన రంగం బలపడితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకే బలం**

ఉద్యాన రంగం కేవలం రైతుల ఆదాయాన్ని పెంచే రంగం మాత్రమే కాదు. ఇది గ్రామీణ ఉపాధి, మహిళల స్వయం ఉపాధి, పోషకాహార భద్రత, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎగుమతుల అభివృద్ధికి కూడా కీలక ఆధారం. ఈ రంగంలో పెట్టే ప్రతి రూపాయి పెట్టుబడి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే సామర్థ్యం కలిగి ఉంది. తెలంగాణలో వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చాలంటే ఉద్యాన రంగానికి అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. ఉద్యాన శాఖను పునర్వ్యవస్థీకరించడం, ఖాళీ పోస్టులను భర్తీ చేయడం, శాస్త్రీయ సాంకేతిక సేవలను ప్రతి రైతుకు చేరవేయడం ద్వారా మాత్రమే ఈ రంగం ఆశించిన స్థాయికి చేరుకోగలదు. రైతు ఆదాయం పెరగాలంటే ఉద్యాన రంగం బలపడాలి. ఉద్యాన రంగం బలపడాలంటే ఉద్యాన శాఖ బలోపేతం కావాలి. అదే తెలంగాణ వ్యవసాయాభివృద్ధికి శాశ్వత మార్గం.



**- జి. అజయ్ కుమార్**

# జీడిమెట్లలో ఘనంగా కట్ట మైసమ్మబంగారు మైసమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

**-అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ నేత చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి**

**-ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కార్యదర్శి**

**-భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగిన విగ్రహ ప్రతిష్ఠా వేడుకలు**

**-జీడిమెట్ల గ్రామంలో భక్తుల సందడి**

**-ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రత్యేక హోమాలు, పూజలు**

**-పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తుల పాల్గొనిక**

జీడిమెట్ల, జులై 12 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి మరియు శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతల ఆలయ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఆద్యంతం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులను అభినందిస్తూ, ఆలయ నిర్మాణం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు కేంద్రబిందువులని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సనాతన ధర్మ పరిరక్షణను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ మహోత్సవంలో డా. ఎస్. మల్లారెడ్డి, కృష్ణా, జోగిని రాజు, మహిపాల్ రెడ్డి, దమ్మని కుమారస్వామి, వీరేష్, దమ్మని యశ్వంత్, మల్లేష్, లక్ష్మణ్, నాగరాజు, శోభన్, ఆంజనేయులు, మధు, దయాకర్, పాపయ్య దొర, శ్రీకాంత్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా సాగింది.






## ఆంజనేయనగర్ సమస్యల పరిష్కారానికి బండి రమేష్‌కు కాలనీవాసుల అభినందనలు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జులై 13: ఎన్నో రోజులుగా ఆంజనేయనగర్ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఊరటనిచ్చిన బండి రమేష్ గారిని కాలనీవాసులు ఘనంగా అభినందించారు. సమస్యల పరిష్కారం కోసం మొదటి నుంచే ప్రజల తరఫున కృషి చేసిన జిట్టా సునీల్ కుమార్ యాదవ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ గారు, జిట్టా సునీల్ కుమార్ యాదవ్ గారిని కాలనీవాసులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంపాదకీయం

## తెరపైకి మెన్ కమిషన్

ఇది అత్యంత బాధాకరమైన విషయం.. ఎందుకంటే జరుగుతున్న సంఘటనలు అలా ఉన్నాయి కాబట్టి. గతంలో ఎన్నడూ కూడా ఈ విధంగా లేదు.. ఇలాంటి సంఘటనలు జరగలేదు. కానీ ఇప్పుడు ఒక దాని తర్వాత ఒకటి చోటు చేసుకుంటున్నాయి. ఎలా ఉంటున్నాయి అంటే.. ఒకదాన్ని మించి మరొకటి ఉంటున్నాయి. పైగా భయాన్ని కలగజేస్తున్నాయి. జీవితంలో పెళ్లి అంటేనే వెన్నులో వణుకు పుట్టే విధంగా చేస్తున్నాయి.పూణేలో కేతన్ అగర్వాల్ ను అతనికి కాబోయే భార్య సియా, ఆమె ప్రియుడు చేతన్ చంపేసిన తర్వాత.. ఆ విషయం వెలుగులోకి వచ్చిన తర్వాత.. ఈ కేసు కు సంబంధించిన అనేక సంచలన నిజాలు ఒకదాని వెంట ఒకటి బయటపడుతున్న తర్వాత.. మనదేశంలో ఒక రకమైన చర్చ నడుస్తోంది. ఆ చర్చ ఏకంగా పార్లమెంట్ దాకా వెళ్ళింది. పైగా పెద్ద పెద్ద రాజకీయ నాయకులు కూడా జరుగుతున్న పరిణామాలను చూసి భయపడుతున్నారు.దేశంలో ఒక వింత, విచిత్రమైన, మునుపెన్నడూ ఊహించని చర్చ మొదలైంది. ఇప్పటివరకు 'మగాడ్రా బుజ్జీ.. నీకేం తక్కువ?' అంటూ మీసాలు తిప్పిన పురుష పుంగవుల కోసం ప్రత్యేకంగా ఒక కమిషన్ కావాలంటూ రాజ్యసభ ఎంపీ అశోక్ కుమార్ మిట్టల్ ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును పార్లమెంట్‌లో పడేశారు. "జాతీయ మహిళా కమిషన్" తరహాలోనే, ఇకపై "జాతీయ పురుషుల కమిషన్" కూడా పెట్టాలని ఆయన డిమాండ్. ఈ బిల్లు బయటకొచ్చిందో లేదో.. పుణెలో జరిగిన కేతన్ అగర్వాల్ హత్య కేసు పుణ్యమా అని సోషల్ మీడియాలో 'మెన్ ఆర్ ఆల్సో హ్యూమన్స్' (మగాళ్లు కూడా మనుషులే) అనే ట్రెండ్ ఊపందుకుంది. కన్నీళ్లు పెడుతున్న 'కండల వీరులు' సమాజంలో మగాడంటే ఎప్పుడూ స్ట్రాంగ్‌గా ఉండాలి, ఏడవకూడదు.. భరించాలి అనే రూల్స్ ఉన్నాయి కదా! కానీ ఈ బిల్లు తెచ్చిన లెక్కలు చూస్తుంటే మగాళ్ల గుండెల్లో దాగున్న బాధలు హిమాలయాలంత ఉన్నట్టు కనిపిస్తోంది. ఇంట్లో భార్య చేతిలో లేదా బెల్లం ముక్క లాంటి అత్తగారి చేతిలో దెబ్బలు తిన్నా బయటకు చెప్పుకోలేక కుమిలిపోయే భర్తలు ఎందరో.. ఎక్స్ లోనో, పోలీస్ స్టేషన్ లోనో ఒక్క తప్పుడు కేసు పడితే.. కెరీర్ గోవిందా! విడాకులయ్యాక పిల్లల్ని చూడనివ్వకుండా కేవలం మెయింటెనెన్స్ డబ్బుల కోసం మాత్రమే వాడుకునే 'ఏటీఎం' మిషన్లుగా మగాళ్లు మారుతున్నారట. ఆఫీసు ఒత్తిళ్లు, సామాజిక అంచనాలు తట్టుకోలేక దేశంలో పురుషుల ఆత్మహత్యల శాతం రాకెట్‌లా దూసుకెళ్తుంటే.. "అయ్యో పాపం" అనే నాథుడే కరువయ్యాడని పురుషుల హక్కుల సంఘాలు గొంతు చించుకుంటున్నాయి. ఒకవేళ దేవుడు కరుణించి అంటే పార్లమెంట్ ఒప్పుకొని ఈ కమిషన్ ఏర్పాటైతే.. మగాళ్లకు ఒక 'సేఫ్ జోన్' దొరుకుతుంది. "మా ఆవిడ నన్ను రోజుకు పదిసార్లు తిడుతోంది సార్" అని ఏడ్చే భర్తలకు ఉచితంగా టిష్యూ పేపర్లు, మానసిక ధైర్యం ఇస్తారు. ఉచిత న్యాయ సహాయం కింద తప్పుడు కేసుల నుంచి ఎలా తప్పించుకోవాలో లాయర్లతో ఫ్రీగా సలహాలు ఇప్పిస్తారు. అలిగిన భర్తలకు, అత్తగారి వేధింపులకు గురయ్యే అల్లుళ్లకు ఇదొక పెద్ద దిక్కు అవుతుంది."మేమేదో మహిళల హక్కులను లాగేసుకుందామని చూడట్లేదు బాబోయ్! వాళ్ల చట్టాలు వాళ్లకుండనివ్వండి.. మాకు కనీసం ఒక చిన్న కంప్లైంట్ బాక్స్ అయినా ఇవ్వండి" అని బిల్లు ప్రతిపాదకులు చేతులు జోడించి మరీ చెప్తున్నారు. చట్టం అవుతుందా.. లేక చాయ్ బిస్కెట్ ముచ్చటవుతుందా? మన దేశ పార్లమెంట్ చరిత్ర చూస్తే 'ప్రైవేట్ మెంబర్ బిల్లులు' చట్టాలుగా మారడం అనేది.. లాటరీలో కోటి రూపాయలు తగలడం కంటే అరుదు. కాబట్టి ఈ బిల్లు రేపో




మాపో చట్టం అయిపోయి, మగాళ్లందరికీ రక్షణ వచ్చేస్తుందని పగటి కలలు కనడం కాస్త అత్యాశే అవుతుంది. అయినప్పటికీ "మగాడికి కూడా మనసుంటుంది, వాడికీ కష్టాలొస్తాయి" అనే ఒక టాపిక్ మీద పార్లమెంట్ లో చర్చ జరగడమే ఒక పెద్ద అద్భుతం. మరి ఈ పురుషుల కమిషన్ ముచ్చట ఎంతవరకు వెళ్తుందో అధికార పక్షం దీనిపై ఎలాంటి 'పంచ్‌లు' వేస్తుందో చూడాలి. అంతవరకు.. ఆల్ ది బెస్ట్ మగాళ్లూ! మీ బాధలను వినడానికి కనీసం ఒక బిల్లు అయినా పుట్టుకొచ్చింది, సంతోషించండి.. ఇది పద్ధతి కాదు.. ఇది విధానం కాదు.. దీనికి పాడాలి చరమగీతం అన్నట్టుగా మాట్లాడుతున్నారు.ఇటీవల కాలంలో మగవాళ్ళను ప్రియురాళ్లు, భార్యలు చంపేస్తున్న నేపథ్యంలో.. ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. పెళ్లి చేసుకోవాలంటే మగవాళ్ళు భయపడిపోతున్నారు. అసలు ఇలా కూడా జరుగుతుందా.. ఇలా ప్రాణాలు తీస్తుంటే ఇక పెళ్లిళ్లు ఎందుకు చేసుకోవాలని మగవాళ్ళు ప్రశ్నిస్తున్నారు. ఒంటరి జీవితమే బాగుంటుందని.. ఒంటరిగా మిగిలిపోవడమే గొప్పగా ఉంటుందని భావిస్తున్నారు. మగవాళ్ళ బాధలు చూడలేక కొన్ని సందర్భాలలో రాజకీయ నాయకులూ స్పందిస్తున్నారు. తాజాగా అశోక్ కుమార్ అనే రాజ్యసభ సభ్యుడు పెద్దల సభలో కీలక వ్యాఖ్యలు చేశాడు. మగవాళ్ళ మీద రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని.. మగవాళ్ళను చంపేస్తున్నారని.. మగవాళ్ళ ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయిందని.. చెబుతూ.. మగ వాళ్లకు కూడా కమిషన్ ఏర్పాటు చేయాలని.. ఆడవాళ్ళ నుంచి మగవారిని కాపాడాలని ఆయన సాక్షాత్తు పెద్దల సభలో వ్యాఖ్యానించడం విశేషం. అయితే ఆయన చేసిన వ్యాఖ్యల పట్ల మెజారిటీ ప్రజల నుంచి సానుకూల ప్రకటన రావడం గమనార్హం.

# "వృద్ధాప్యం... ఒక అందమైన అధ్యాయం కావాలి; అనాథ జీవితంగా మారకూడదు"

## కోట్ల ఆస్తులు కాదు... తల్లిదండ్రులకు కావలసింది ప్రేమతో కూడిన ఒక చేయి, ఆప్యాయతతో పలికే ఒక మాట, ఆదుకునే ఒక మనసు



సమాజానికి కనువిప్పుమనిషి జీవితంలో బాల్యం, యవ్వనం, మధ్యవయస్సు ఎంత సహజమో... వృద్ధాప్యం కూడా అంతే సహజం. అయితే ఒకప్పుడు కుటుంబంలో పెద్దలకు గౌరవం, ప్రేమ, నిర్ణయాధికారం ఉండేది. ఇప్పుడు చాలామంది వృద్ధులకు ఒంటరితనం, నిర్లక్ష్యం, అవమానం, అనాధ భావనే తోడవుతోంది.తన బిడ్డ పుట్టిన రోజు నుంచి మొదటి అడుగు వేయించే వరకు... మొదటి అక్షరం నేర్పే వరకు... చదివించి, ఉద్యోగంలో నిలబెట్టి, పెళ్లి చేసి, ఆస్తులు కూడబెట్టి, జీవితాన్ని సర్దుబాటు చేసిన తల్లిదండ్రులు... చివరికి తమ వృద్ధాప్యంలో "మాకు తోడెవరు?" అని ప్రశ్నించే పరిస్థితి రావడం మన సమాజానికి శోచనీయంనేడు విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న కొడుకులు, కూతుళ్లు కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. కానీ అదే తల్లిదండ్రులు స్వదేశంలో ఒంటరిగా మందులు వేసుకోవడానికి, ఆసుపత్రికి వెళ్లడానికి, ఒక గ్లాసు నీళ్లు ఇచ్చే మనిషి కోసం ఎదురు చూస్తున్నారు. బ్యాంకు ఖాతాలో లక్షలు ఉండొచ్చు... కానీ పక్కన కూర్చొని "అమ్మా... నాన్నా ఎలా ఉన్నారు?" అని అడిగే మనసు లేకపోతే ఆ సంపదకు విలువ ఏమిటి?ఒకప్పుడు మన ఇంటి పెద్దలు మనకు నీడనిచ్చిన వృక్షాలు. నేడు ఆ వృక్షాలనే వృద్ధాశ్రమాల గుమ్మం దగ్గర వదిలేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. కేర్ టేకర్లు, పని మనుషులు, ఆశ్రమ నిర్వాహకులు తల్లిదండ్రుల స్థానాన్ని ఎప్పటికీ భర్తీ చేయలేరు. వారు సేవ చేస్తారు... కానీ బిడ్డ ఇచ్చే ప్రేమను ఇవ్వలేరు.ఆస్తి కోసం... అనుబంధాలను మరిచిపోతున్నామా?నేడు అనేక కుటుంబాల్లో సమస్యల మూలం ఆస్తి. "అమ్మ చిన్నోడిని ఎక్కువగా ప్రేమించింది...", "నాన్న పెద్దోడికి ఎక్కువ ఇచ్చాడు...", "చెల్లెలి వైపు మొగ్గు చూపారు..." అంటూ అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు పరస్పరం నిందించుకుంటున్నారు. చివరికి నష్టపోయేది ఎవరు? కన్నతల్లిదండ్రులే.తల్లిదండ్రులు జీవించి ఉండగానే వారి మనసును ముక్కలు చేసి... మరణించిన తర్వాత భారీ పూలమాలలు వేసి కన్నీళ్లు కార్చడం నిజమైన భక్తి కాదు. బ్రతికి ఉన్నప్పుడు వారిని నవ్వించడం... అదే అసలైన పుత్రధర్మం.మన భారతీయ సంస్కృతి ఏమి చెబుతోంది?మన సంస్కృతి "మాతృదేవో భవ... పితృదేవో భవ" అని వేల ఏళ్ల క్రితమే చెప్పింది. దేవుడిని చూడకపోయినా తల్లిదండ్రులను చూస్తాం. వారికి సేవ చేయడం కన్నా గొప్ప పూజ మరొకటి లేదు.రాముడు తండ్రి మాట కోసం రాజ్యాన్ని వదిలాడు. శ్రవణ కుమారుడు గుడ్డివారైన తల్లిదండ్రులను భుజాలపై మోసుకుని తీర్థయాత్ర చేయించాడు. అలాంటి సంస్కృతి ఉన్న దేశంలోనే నేడు వృద్ధులు కోర్టుల చుట్టూ తిరిగి పోషణ కోసం కేసులు వేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరం.తప్పు ఎక్కడ జరుగుతోంది?తల్లిదండ్రులదా? పిల్లలదా? లేదా సమాజానిదా?ఈ మూడు కోణాల్లోనూ ఆలోచించాలి.పిల్లలకు చిన్నప్పటి నుంచే మార్కులు, ఉద్యోగం, డబ్బు మాత్రమే నేర్పుతున్నాం. కానీ కృతజ్ఞత, పెద్దల పట్ల గౌరవం, కుటుంబ బాధ్యతలను నేర్పడంలో వెనుకబడుతున్నాం.కొన్ని కుటుంబాల్లో కోడలు అత్తమామలను తల్లిదండ్రులుగా భావించదు. మరికొన్ని చోట్ల అత్తమామలు కోడలిని సొంత కూతురిగా చూడరు. భార్యాభర్తల మధ్య అపార్థాలు పెరిగి చివరికి వృద్ధుల జీవితాలను చీకటిలోకి నెట్టేస్తున్నాయి.కర్మ... ప్రకృతి ఇచ్చే సమాధానంప్రకృతి గొప్ప న్యాయమూర్తి.ఈ రోజు మనం మన తల్లిదండ్రులను ఎలా చూసుకుంటామో... రేపు మన పిల్లలు మనల్ని అలాగే చూస్తారు.ఈ రోజు తల్లిని నిర్లక్ష్యం చేసిన కొడుకు... రేపు తన కొడుకుతో అదే బాధ అనుభవించే రోజు రావచ్చు.మనం నాటిన విత్తనమే మొలకెత్తుతుంది. ప్రేమ నాటితే ప్రేమే వస్తుంది. నిర్లక్ష్యం నాటితే ఒంటరితనమే మిగులుతుంది.ఒక చెట్టు ఇచ్చే సందేశంఇంటి ముందు ఒక చిన్న మొక్క నాటితే... అది సంవత్సరాల పాటు నీడనిస్తుంది.అలాగే తల్లిదండ్రులు మన జీవితంలో ప్రేమ అనే విత్తనం నాటుతారు. ఆ ప్రేమకు ప్రతిఫలంగా వారి వృద్ధాప్యంలో మనం నీడగా నిలబడాలి.చెట్టు ఎండిపోయాక నీళ్లు పోయడం ఎంత వ్యర్థమో... తల్లిదండ్రులు లేని తర్వాత ఫోటో ముందు ఏడవడం కూడా అంతే వ్యర్థం.వృద్ధాప్యం అందంగా ఉండాలంటే...వారితో ప్రతిరోజూ కొంత సమయం గడపండి.వారి మాట వినండిసమయానికి మందులు వేయించండిఆరోగ్య పరీక్షలు చేయించండివారిని దేవాలయాలకు, బంధువుల ఇళ్లకు తీసుకెళ్లండి.మనవలు, మనవరాళ్లతో సమయం గడిపేలా చేయండి"మీరు మా కుటుంబానికి భారముకాదు... ఆశీర్వాదం" అనే భావన వారికి కలిగించండి.సంపద కాదు... సంతానం సేవే గొప్ప ఆస్తికోట్ల రూపాయల ఆస్తులు సంపాదించడం గొప్ప కాదు.తల్లిదండ్రుల హృదయంలో స్థానం సంపాదించడం గొప్ప.బంగారు నగలు, భవంతులు, బ్యాంకు బ్యాలెన్స్... ఇవన్నీ జీవితాంతం తోడుండవు. కానీ తల్లిదండ్రుల ఆశీర్వాదం తరతరాలకు తోడుంటుంది.ప్రతి మనిషి ఒకరోజు వృద్ధుడవుతాడు. అది తప్పించుకోలేని సత్యం.అందుకే ఈ రోజు మన తల్లిదండ్రుల చేతులు పట్టుకుందాం. వారి చివరి రోజులు కన్నీటితో కాదు... చిరునవ్వులతో నింపుదాం. వారు ఈ లోకం విడిచిపోయిన తర్వాత "అమ్మా... నాన్నా..." అంటూ విలపించడం కంటే... వారు బ్రతికి ఉండగానే ప్రేమతో సేవ చేయడం లక్ష రెట్లు గొప్పది.తల్లిదండ్రులు దేవుళ్లు కాదు... దేవుళ్లకంటే గొప్పవారు.వారికి మనం ఇచ్చే ప్రేమ... మన పిల్లలకు మనం రాసే భవిష్యత్తు."మాతృదేవో భవ... పితృదేవో భవ" అనే భావన ప్రతి ఇంటిలో పునర్జన్మ పొందిన రోజే... వృద్ధాశ్రమాలు ఖాళీ అవుతాయి, ప్రతి ఇల్లు ఆలయంగా మారుతుంది.

## ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

## ఎమ్మెల్సీ కోదండరామ్ కు రిటైర్మెంట్ ఉద్యోగుల వినతి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 12,(విజన్ ఆంధ్ర)టిజీఎస్ ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగులకు రావాల్సిన 2017,2021పిఅర్సీ బకాయిలు చెల్లించాలని ఆర్టీసీ రిటైర్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కోదండరాం కు వినతిపత్రం అందజేశారు.ఆదివారం మంచిర్యాల లో తెలంగాణ ఉద్యమకారుల సమావేశానికి హాజరైన కోదండరామ్ ను ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగులు కలిసి సమస్యలు విన్నవించుకున్నారు.ఆర్టీసీ సంస్థలో పనిచేసి రిటైర్మెంట్ అయిన వారికి పెన్షన్ లేదని,ఆసరా పెన్షన్ తోపాటు తెల్ల రేషన్ కార్డులు అందించాలని,రిటైర్డ్మెంట్ అయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు.సంస్థలో 40 ఏళ్ళు సుధీర్గంగా సేవలందించి, సంస్థ పురోగభివృద్ధికి కృషి చేసిన కార్మికుల, విశ్రాంత ఉద్యోగుల భార్య, భర్తలకు ఉచిత ప్రయాణం కల్పించేవిధంగా చొరవ చూపాలని తెలిపారు.తమ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి. రాజయ్య, కార్యదర్శులు కేవి ముబారక్, కే. రాంచందర్,ఆదిలాబాద్ రీజన్ అధ్యక్షులు ఎన్ హెచ్. రావు,కార్యదర్శి ఎన్ ఎస్. రావు,మంచిర్యాల డిపో అధ్యక్షులు జీసి. మాణిక్యం,ప్రధాన కార్యదర్శి కేఎంఎస్. రెడ్డి,కార్యదర్శి ఎన్ఏ. రావు, కరీంనగర్ రీజన్ అధ్యక్షులు కే. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై అవగాహన రథం ను ప్రారంభించిన ఎమ్మెల్యే



పెబ్బేరు జులై 12 ( విజన్ విజన్) :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్) పై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెబ్బేరు మున్సిపాలిటీలో ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రచార ఆటోను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ,మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాదని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమో దైన ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు అవసరమైన సవరణలు చేసుకునేలా అవగహన కలిగి ఉండాలని సూచించారు. ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఎస్ఐఆర్ ప్రక్రియన నిర్ల క్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరా లను పరిశీలించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, కౌన్సిలర్లు తాటికొండ కృష్ణ, పర్వీన్ షకీల్,మాజీ సర్పంచులు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్,రణధీర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు, సత్యనారాయణ, నరసింహనాయుడు, మల్లేష్ యాదవ్, వడ్డె అంజి, మాజీ డైరెక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందన జర్నలిస్టు రఘురాం రెడ్డి కుటుంబాన్ని ఆదుకున్న దాన కర్ణుడు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి



బద్వేలు, జూలై 12 (విజన్ ఆంధ్ర) బద్వేల్ మున్సిపాలిటీ మడకలవారిపల్లె గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మడకల రఘురాం రెడ్డి గత నాలుగు నెలల క్రితం కారులో ప్రయాణిస్తుండగా పశువులు అడ్డు రావడంతో వాటిని తప్పించే క్రమంలో రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో గాయపడ్డ రఘురాం రెడ్డి సుమారు 15 రోజులు వరకు బెంగళూరు లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది ఇతని కుటుంబానికి బద్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ బిజెపి నాయకుడు, ప్రజా సేవలో ముందుంటూ పట్టణంలో పచ్చదనం కొరకు అనేక చోట్ల చెట్లు నాటించి వాటిని సంరక్షిస్తూ ఉంటూ తన సేవలు కొనసాగిస్తూ ప్రజల చేత మన్ననలు పొందిన పద్మావతి హాస్పిటల్ అధినేత పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి మానవతా దృక్పథంతో విశాల హృదయంతో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రంగురామిరెడ్డి కుమారుడు ధనుంజయ రెడ్డి కి నేడు 20 లక్షల రూపాయల డిడిని చెక్కు రూపంలో వారి కుటుంబ సభ్యులకు అందజేసి రాష్ట్రస్థాయిలో ఒక జర్నలిస్టు కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసి తన ఉదారతను చాటుకున్నారు ఈ విషయమై బద్వేల్ పట్టణంలోని ప్రజలు సతీష్ రెడ్డి చేసిన సహాయం గురించి హర్షం వ్యక్తం చేశారు

# కలలకు రెక్కలు తొడిగిన దంపతులు..

# ప్రతిభావంతులైన విద్యార్థులకు తొలి విమానయానం

- –జీడిమెట్ల ఎస్‌హెచ్ఓ గడ్డం మల్లేష్ లెక్చరర్ సుశీల దంపతుల వినూత్న సేవ
- –బిక్నూర్ జెడ్పీహెచ్ఎస్‌లో ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు అరుదైన అవకాశం
- –'బ్యాక్ టు బ్యాక్ (B2B)' కాన్సెప్ట్‌తో భిక్కనూరు నుంచి బెంగళూరుకు విద్యా విహారం
- –తొలి విమాన ప్రయాణంతో విద్యార్థుల్లో నూతన ఆత్మవిశ్వాసం
- –బెంగళూరులో ప్రముఖ ప్రదేశాల సందర్శనతో విస్తృత అవగాహన
- –"భవిష్యత్ తరానికి మన వంతు చేయూత అందించాలనే సంకల్పమే మా లక్ష్యం" ఎస్‌హెచ్ఓ గడ్డం మల్లేష్




జీడిమెట్ల, జులై 12 (విజన్ ఆంధ్ర); సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ, ప్రతిభావంతులైన విద్యార్థుల భవిష్యత్‌కు కొత్త దారులు చూపించే అరుదైన కార్యక్రమాన్ని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ గడ్డం మల్లేష్, లెక్చరర్ సుశీల దంపతులు చేపట్టారు. కామారెడ్డి జిల్లా బిక్నూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతిలో అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులు వంశీక, సహస్ర, మహేష్, నౌషిన్, జంగంపల్లి స్పందనలకు జీవితంలో మరపురాని అనుభూతిని అందించారు. 'బ్యాక్ టు బ్యాక్ (దీ2దీ)' కాన్సెప్ట్‌లో భాగంగా ఈ విద్యార్థులను భిక్కనూరు నుంచి బెంగళూరుకు విమానంలో తీసుకెళ్లి, అక్కడి ప్రముఖ పర్యాటక, విద్యా, విజ్ఞాన కేంద్రాలను సందర్శింపజేశారు. తొలిసారి విమాన ప్రయాణం చేసిన విద్యార్థులు ఆనందోత్సాహాలతో మురిసిపోయారు. ఈ కార్యక్రమం వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, ఉన్నత లక్ష్యాల సాధనకు మరింత ప్రేరణనిచ్చిందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, "సమాజంలో మనం ఎదిగిన తర్వాత మనలాంటి తదుపరి తరానికి కూడా చేయూత అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత గా తీసుకోవాలన్నారు. విద్యార్థులు పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం అని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి దేశ నిర్మాతలు అని పేర్కొన్నారు. వారి కలలకు రెక్కలు తొడగడమే మా సంకల్పం" అని చెప్పారు. ఈ వినూత్న కార్యక్రమంపై స్థానికులు, విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, గడ్డం మల్లేష్–సుశీల దంపతుల సేవాభావాన్ని ప్రశంసించారు. ప్రతిభను ప్రోత్సహిస్తూ, విద్యార్థుల్లో ఉన్నత ఆశయాలను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

## హేమచందర్ పదవి విరమణ విద్యారంగానికి తీరని లోటు

సూర్యాపేట, జులై 12 :(విజన్ ఆంధ్ర)తన 30యేళ్ళ పదవి కాలంలో వివిధ ప్రభుత్వ కళాశాలల్లో లెక్చరర్గా, ప్రిన్సిపల్గా, ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీగా చకిలం హేమచందర్ ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారని ఇంటర్ ఇంటర్ విద్యా జేఏసి చైర్మన్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. ఆదివారం స్థానిక విజయ్ బాంకెటోల్లో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన చకిలం హేమచందర్ పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. చకిలం హేమచందర్ తన పదవి కాలంలో విద్యార్థులకు, అధ్యాపకులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండేవారన్నారు. ప్రతి సమస్యను సులువుగా తీసుకొని పరిష్కరించేవారని సహ ఉద్యోగులకు ఆయన అందించిన సహకారాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన పదవి విరమణ ఇంటర్ బోర్డుకు తీరని లోటు అయినప్పటికి ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం కాబట్టి ఆయన బావి జీవితం సుఖ సంతోషాలతో తూలతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్ పెరుమాళ్ళ యాదయ్య, శాగంటి శ్రీనివాస్, చిత్రం యాదగిరి, భానునాయక్, యర్ర అంజయ్య, సులోచనరాణి, డి.విజయనాయక్, ప్రసాద్, సైదులు, హేమ్లానాయక్, ఆర్.అవిలయ్య, కె.రామదాసు, గొడిశాల అశోక్, కర్నాటి శ్రీనివాస్, గునగంటి వెంకటేశ్వర్లు, గోరెంట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను నిరంతరం అప్రమత్తతో భాగస్వామ్యం కావాలి

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 12 (విజన్ ఆంధ్ర)సర్ పై బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ బాధ్యులతో ఆదివారం రోజున సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... ఎస్ఐఆర్ ప్రక్రియ కీలకమైన దశకు చేరుకుందని అన్నారు. ఎన్యుమరేషన్ ఫామ్స్ ఓటరులకు చేరాయని, వాటిని ఓటరు వివరాలతో పూర్తి చేసిన ఫామ్స్ బీఎల్వో లకు అందే విధంగా పార్టీ బీఎల్ఏ లు పని చేసేలా చూడాలని సూచించారు. హెల్ప్ డెస్క్ కు మంచి స్పందన వస్తోందని, ఓటర్లకు మరింతగా అందుబాటులో ఉండాలని కోరారు. డివిజన్ల వారీగా ఎస్ఐఆర్ ఏ మేరకు సాగుతుందో అన్న విషయంపై సమాచారాన్ని సేకరించాలని అన్నారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తెలపాలని కోరారు. కార్యక్రమంలో హెల్ప్ డెస్క్ బాధ్యులు మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు పోలపల్లి రామ్మూర్తి, బైరపాక ప్రశాంత్, గండ్రకోట రాకేష్ యాదవ్, తక్కళ్ళపల్లి వినీల్ రావు, తదితరులు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజమంతా కదలిరావాలి: మంత్రి కొండా సురేఖ

హనుమకొండ, జూలై 12: మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న నిర్వహించనున్న 'సే నో టు డ్రగ్స్' 2కే అవగాహన ర్యాలీ పోస్టర్‌ను మంత్రి కొండా సురేఖ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం యువత జీవితాలను నాశనం చేయడమే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, మీడియా, విద్యాసంస్థలు, ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. సామాజిక బాధ్యతతో టీఎస్‌జేయూ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ర్యాలీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. టీఎస్‌జేయూ రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలపై నిరంతర అవగాహన ద్వారానే యువతను రక్షించగలమన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ, సమాజంలో చైతన్యం పెంపొందించేందుకు జర్నలిస్టులు తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తారని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జిల్లా కోశాధికారి సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ, జూలై 23న నిర్వహించే 2కే ర్యాలీలో విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, జర్నలిస్టులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ రాష్ట్ర, జిల్లా నాయకులు వేణు , నగేష్ గౌడ్ , నరేష్ గౌడ్ , వరంగల్ జిల్లా కమిటీ ఈద శ్రీనాథ్ ,నాగపురి అవినాష్ , కౌడగాని మోహన్ రావు ,తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ(భూ సేకరణ) శాఖ
కలెక్టర్, జనగాం గారి ప్రాథమిక ప్రకటన
ఫారం - VI
(చట్టం- 30/2013 లోని సెక్షన్ 11 (1) సబ్ రూల్-1 రూల్ 19 ప్రకారం

యస్.డి.సి. ఫైల్ నెం. C/45-7-1/2022 తేది: 06.07.2026.
కలెక్టర్, ఫైల్ నెం.G2/684/2022 తేది: 08.07.2026.
గెజిట్ నెం.JN/LA/ 08 /2026 తేది: 11.07.2026

ఈ దిగువ నిర్దిష్ట పరచిన జనగామ జిల్లా, పాలకుర్తి మండలం, పాలకుర్తి గ్రామ పరిధిలోని మొత్తం ఎకరాలు 3.19 గుంటల భూమి జె.సి.ఆర్.డి.ఎల్.ఐ.ఎస్. ఫేజ్-III, ప్యాకేజీ-VI కింద పాలకుర్తి చెరువు ప్రధాన కాలువ 3 ఎల్ ఆఫ్ లెఫ్ట్ బ్రాంచ్ మైనర్ ఆఫ్ మెయిన్ కెనాల్ ఆఫ్ పాలకుర్తి ట్యాంక్ కి మీ 0.000 నుండి కి మీ 0.600 వరకు కెనాల్ నిర్మాణ నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నందుని భావించినందున భూసేకరణ పునరుపాది, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 30/2013 లోని సెక్షన్ 11 (1) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

అంతేకాక, పై నీటిపారుదల ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణను న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు పునరావాసం మరియు పునర్నిర్మాణ చట్టం, 2013 లోని అధ్యాయం-II (సామాజిక ప్రభావ మదింపు) మరియు అధ్యాయం-III (ఆహార భద్రతకు సంబంధించిన ప్రత్యేక నిబంధనలు) అమలులో నుండి, తెలంగాణ సవరణ చట్టం, 2016 (చట్టం 21 ఆఫ్ 2017) ద్వారా చేర్చబడిన సెక్షన్-10A ప్రకారం, జి.ఓ.ఎం.ఎస్. నెం.63, రెవెన్యూ శాఖ, తేదీ: 29.07.2017 ప్రకారం మినహాయించబడినందున, ఈ భూసేకరణకు అధ్యాయం-II మరియు అధ్యాయం-III నిబంధనలు వర్తించవు.

ఈ భూసేకరణ కారణంగా మొత్తం కుటుంబాలు శూన్యం (Nil) మాత్రమే నిర్వాసితులయ్యే అవకాశం ఉన్నందున, ప్రభావిత కుటుంబాల పునరావాసం మరియు పునర్నిర్మాణం కొరకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జనగామ గారిని అడ్మినిస్ట్రేటర్‌గా నియమించడమైనది.

అందువల్ల, దిగువ షెడ్యూల్లో పేర్కొన్న జనగామ జిల్లా, పాలకుర్తి మండలం, పాలకుర్తి గ్రామంలోని సుమారు ఎకరాలు 3.19 గుంటల భూమిని పై ప్రజాప్రయోజనం కొరకు భూసేకరణ చేయుటకు ఈ ద్వారా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయబడుచున్నది.

అనుభందము
3 ఎల్ ఆఫ్ లెఫ్ట్ బ్రాంచ్ మైనర్ ఆఫ్ మెయిన్ కెనాల్ ఆఫ్ పాలకుర్తి ట్యాంక్
గ్రామము: పాలకుర్తి మండలం:పాలకుర్తి జిల్లా: జనగాం

| క్రమ సంఖ్య | సర్వే నెంబర్ | టైటిల్ రకం | భూమి రకం మెట్టు /తరి | భూసేకరణ చేయు విస్తీర్ణము | ఆసక్తి కలిగియున్న వ్యక్తుల పేరు మరియు చిరునామ | రికార్డ్ ప్రకారం పట్టాదరు పేరు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | 411 | పట్టా | ఖుష్కి | 0.03 | కొంగరి విజయ్ కుమార్ తండ్రి కొమురయ్య | | |
| 2 | 411 | పట్టా | ఖుష్కి | 0.09 | | | |
| 3 | 411 | పట్టా | ఖుష్కి | 0.13 | గడేపాక పుల్లయ్య తండ్రి పెంటయ్య | | |
| 4 | 411 | పట్టా | ఖుష్కి | 0.02 | గడేపాక సోమయ్య తండ్రి ఎల్లయ్య | | |
| 5 | 411 | పట్టా | ఖుష్కి | 0.16 | | | |
| 6 | 411 | పట్టా | ఖుష్కి | 0.08 | | | |
| 7 | 411 | పట్టా | ఖుష్కి | 0.08 | | | |
| | | | మొత్తం | 1.19 | | | |
| 8 | 406 | పట్టా | ఖుష్కి | 0.03 | రోడ్ | | |
| 9 | 406 | పట్టా | ఖుష్కి | 0.08 | | | |
| 10 | 406 | పట్టా | ఖుష్కి | 0.23 | కత్తుల మల్లేష్ తండ్రి సోమనాథం కత్తుల కేతమ్మ భర్త వెంకటేశ్వర్లు కత్తుల పెద్ద పురం తండ్రిసోమనాథ | | |
| | | | మొత్తం | 0.34 | | | |
| 11 | 407 | పట్టా | ఖుష్కి | 0.05 | | | |
| | | | మొత్తం | 0.05 | | | |
| 12 | 408 | పట్టా | ఖుష్కి | 0.02 | | | |
| 13 | 408 | పట్టా | ఖుష్కి | 0.18 | కొంగరి రాజయ్య తండ్రి సోమల్లు | | |
| 14 | 408 | పట్టా | ఖుష్కి | 0.09 | | | |
| 15 | 408 | పట్టా | ఖుష్కి | 0.12 | | | |
| | | | మొత్తం | 1.01 | | | |
| | | పూర్తి మొత్తం | | 3.19 | | | |

వృక్షములు /నిర్మాణములు
గ్రామము: పాలకుర్తి మండలం:పాలకుర్తి జిల్లా: జనగాం

| వ.నం | సర్వే నం | విస్తీర్ణం | ఆసక్తి కలిగిన వ్యక్తుల పేర్లు మరియూ చిరునామ | వృక్షములు | | నిర్మాణములు | | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | రకము | సంఖ్య | రకము | ప్లీన్త్ ఏరియా/ సంఖ్య | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 408 | 0.09 | | తాటి | 1 | | | |
| 2 | 408 | 0.12 | | | | బోర్ | 1 | |

ఇట్టి ప్రాధమిక నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధణ చట్టం, 2013 (నెం. 30/2013) లోని నియమములోని సెక్షన్ 11 (1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారిచేయనైనది.

భూమి యెక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, జనగాం మరియు భూ సేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, యల్.ఎ. ఆర్ & ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యలము వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం /జిల్లా కలెక్టర్, జనగాం గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ యల్.ఎ. ఆర్ & ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూ సేకరణకు సంబదించి సెక్షన్ 12 ప్రకారం పైన తెలిపిన భూములలోని ఎద్దైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమంతిచ నైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, జనగాం గారి అనుమతి లేకుండా ప్రాధమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆ ప్రకటణలో ఉపహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు అమ్మకం తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు. భూసేకరణ విషయములో సంబంధింత భూ యజమానులకు ఏమైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్/భూ సేకరణ అధికారి యల్ ఎ. ఆర్ & ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గార్లకు ఇట్టి ప్రకటన జారీచేసిన (60) దినముల లోపల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసియుంది.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ, యల్.ఎ., ఆర్ & ఆర్, యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్ జనగాం
సం/- అదనపు కలెక్టర్ జనగాం
సం/- జిల్లా కలెక్టర్, జనగాం

DIPR RO NO:458-LA/PP/ADVT/PUB/2026-276 తేదీ 12-07-2026


# కురుమ కులస్తుల సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం

**-కుంట్లూరు గ్రామ కురుమ సంఘం పెద్ద కురుమ దడిగ కొమురయ్య కురుమ, శేలోజీ కంకల సత్తయ్యకురుమ**

**-కురుమ సంఘం నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం**



అబ్దుల్లాపూర్ మెట్, జులై 12 (విజన్ ఆంధ్ర) : కురుమ కులస్తులు ఐక్యంగా ముందుకు సాగడంతో పాటు సమిష్టి కృషితోనే కురుమ సంఘం అభివృద్ధికి బీజం పడుతుందని కుంట్లూరు గ్రామ కురుమ సంఘం పెద్దకురుమ దడిగ కొమురయ్య కురుమ, శేలోజీ కంకల సత్తయ్యకురుమలు పేర్కొన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, ఎంఎంసీ నాగోల్ సర్కిల్ కుంట్లూరు గ్రామం కురుమ సంఘం దేవాలయ సముదాయంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులుగా నీళ్ల జంగయ్య కురుమ, ప్రధాన కార్యదర్శిగా పల్లె మల్లేశం కురుమ, కోశాధికారిగా కోదూరి అశోక్ కురుమ, ఉపాధ్యక్షులుగా రావుల నరసింహ కురుమ, అచ్చిన శీను కురుమ తదితర కురుమ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కురుమ కుల పెద్దలు నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కుంట్లూరు గ్రామంలో కురుమ సంఘం అభివృద్ధికై ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితోనే ముందుకు సాగాలని కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించిందన్నారు. భవిష్యత్తులో గ్రామంలోని శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు కులంకుశంగా చర్చించారు. అనంతరం నూతన కమిటీ సభ్యుల పరిచయ వేదిక, కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు గుత్తి రమేష్ కురుమ, బండ శంకరయ్య కురుమ, కార్యదర్శులు నర్రి శ్రీశైలం కురుమ, కొత్తకుర్మ మల్లేష్ కురుమ, కొండే ప్రదీప్ కురుమ, బర్ల లింగస్వామి కురుమ, సహాయ కార్యదర్శులు పాలంచి రాజు కురుమ, మీస బాలరాజు కురుమ, మంగ కృష్ణ కురుమ, మంగ నరసింహ కురుమ, గౌరవ సలహాదారులు కప్పే రమేష్ కురుమ, అదే మల్లేష్ కురుమ, జమ్ము వీరభద్రం కురుమ, కమిటీ సభ్యులు జమ్ము యాదయ్య కురుమ, అరిగే లింగస్వామి కురుమ, ఒగ్గు అయోధ్య కురుమ, కుండే భిక్షపతి కురుమ, నర్రి శ్రీశైలం కురుమ, కురుమ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్ అండ్ బి శాఖను దేశంలోనే నంబర్‌వన్ తీర్చిదిద్దుతాం

**రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



నార్కెట్ పల్లి,జులై12,(విజన్ ఆంధ్ర)రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖను అన్ని రంగాల్లో నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన నల్గొండ జిల్లా,నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కట్‌పల్లి మండల కేంద్రంలో 76 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్ననార్కట్‌పల్లి-మునుగోడు సేతుబంధు (సీఆర్ఐ) రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ,మెరుగైన రహదారులు,వంతెనలు,మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.నల్లగొండ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,రోడ్లు,సాగునీరు, వ్యవసాయం తదితర రంగాల్లో భారీ పెట్టుడులు పెట్టి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే ధాన్యం అత్యధికంగా పండించిన జిల్లా నల్గొండ అని అన్నారు.నార్కట్‌పల్లి-మునుగోడు రహదారి అభివృద్ధి పనుల్లో స్థానిక రైతుల భూములకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసి నార్కట్‌పల్లి ప్రాంతాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిద్దుతామని చెప్పారు.2028లో ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పూర్తి చేసి నార్కట్పల్లి మండల ప్రజలకు తాగునీరు, సాగు నీరు అందిస్తామని చెప్పారు.నార్కెట్ పల్లి మండలంలో 600 కోట్లతో హ్యాం రోడ్లు,4వేల కోట్లతో రాష్ట్రంలోని అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్,సేతు బందు సిఆర్ఐఎఫ్ చీఫ్ వసంత నాయక్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి,నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేటమండలకబడ్డీఅసోసియేషన్ కమిటీఎన్నిక



నారాయణపేట , జూలై 12 ( విజయం ఆంధ్ర) తెలంగాణ రాష్ట్రకబడ్డీ అసోసియేషన్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట మండల స్థాయి కబడ్డీ అసోసియేషన్‌ను ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నారాయణపేట జిల్లా అడహక్ కమిటీ చైర్మన్ఇ. కురుమూర్తి గౌడ్, యాదయ్య, బాలరాజయ్య, చంద్రశేఖర్ సమక్షంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట లో ఎన్నుకున్నారు.ఈ మండల కబడ్డీ కమిటీ లో అధ్యక్షునిగా నర్సిములు, పి ఈ టి కార్యదర్శిగా వేణుగోపాల్ పీడీ ,కోశాధికారి గా రామకృష్ణ రెడ్డి ని ఎన్నుకోనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీసేందుకు ముమ్మరంగా ప్రయత్నం చేయాలని అన్నారు. నూతన కమిటీ సభ్యులు క్రీడాకారులను చైతన్యం చేస్తూ మండల స్థాయి నుండి జిల్లా రాష్ట్ర స్థాయి వరకు రాణించే విధంగా తయారు చేయాలన్నారు.అంతేకాకుండా నారాయణపేట మండలంలో కబడ్డీ క్రీడాకారులను జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి వరకు క్రీడల్లో రాణించే విధంగా వారిని తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి, జి ఆర్ రెడ్డి,కార్తీక్, పిడి లు నర్సిములు,వెంకటప్ప, బాలరాజ్,సాయినాథ్, మౌలాయి,శ్రీధర్, రాజశేకర్, గణేష్,రమేష్, నవీన్ లు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు జరా చూడండ్రీ..!

**-ఈ నగరానికి ఏమైంది**
**ఒకవైపు చెత్త చెదారం మరోవైపు రోడ్డుపై గుంతలు**
**- చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు**
**-రాజదాని తర్వాత రాజధాని అంటే ఇదేనా**
**-స్మార్ట్ సిటీ అంటే ఇదేనా**



హన్మకొండ జిల్లా బ్యూరో ఛీఫ్12 జులై( విజన్ఆంధ్ర ఈ మహానగరంలో ఎటువైపు చూసిన చెత్త చదరంతో కూడిన కూడలిలే దర్శనం అవుతున్నాయి. రాజధాని తర్వాత రాజధాని అయిన ఈ మహానగరం హన్మకొండ లొ ఏ కాలనీకి వెళ్లిన చెత్త చెదర మాత్రము గుట్టలు గుట్టలుగా పేరుకుపోతుందని చెప్పవచ్చు అసలే వర్షాకాలం అందులో ఈ చెత్త వల్ల ప్రజలకు నానా ఇక్కట్లు పడుతున్నట్లు కాలనీ ప్రజలు తెలుపుతున్నారు. ఈ నగరంలో పెద్ద పెద్ద జంక్షన్ ల వద్ద.. కాలనీ కూడలి వద్ద.. ఎప్పుడు రద్దీగా ఉండే ప్రాంతాలలో.. చిన్నపిల్లలు కుటుంబ సభ్యులు తిరిగే ప్రదేశాలలో.. చెత్త గుట్టలు గుట్టలుగా పేరుకపోవడం, దాని నుండి వచ్చే దుర్వాసన, చెత్త ద్వారా వ్యాపించే దోమలు,ఈగల వల్ల రోగల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు, అంతేకాకుండా కాలనీవాసుల, ప్రజల, ఆరోగ్యంతో చెలగాటం ఆడినట్లే అవుతుంది కదా...! అని బాటసారరులు వాపోతున్నారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపించిన సమయంలో కూడా మున్సిపల్ అధికారులు ఈ చెత్త చదరంపై కన్నేరే చేయడం లేదని..?కాలనీ ప్రజలు బాధపడుతున్నారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని కాలనీలో చెత్తాచెదరం వేయకుండా కూడలిలో పలు సదుపాయాలు కల్పించాలని, నగర ప్రజలు కాలనీవాసులు కోరుకుంటున్నారు, నగరంలో చౌరస్తా సమీపాన టైలర్ స్ట్రీట్లో ఎప్పుడు నిరంతరం ప్రజలు, రద్దీగా కొనసాగే కూడలిలో చెత్త చదరం పేరుకుపోయి కాలనీ ప్రజలు, కొనుగోలుదారులు, ఇబ్బందికి గురవుతున్నట్లు తెలిపారు, అదేవిధంగా చెత్త వెయ్యని ప్రదేశంలో చెత్త వేసినట్లయితే మున్సిపల్ అధికారుల ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని, చెత్త నిషేధిత ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ ఉన్నత అధికారులకు తెలుపుతున్నారు.


తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ(భూ సేకరణ) శాఖ
కలెక్టర్, జనగాం గారి ప్రాథమిక ప్రకటన
ఫారం - VI
(చట్టం- 30/2013 లోని సెక్షన్ 11 (1) సబ్ రూల్-1 రూల్ 19ప్రకారం

యస్.డి.సి. ఫైల్ నెం.B/25/2026 తేది:10.07.2026.
కలెక్టర్, ఫైల్ నెం.G2/396/2026 తేది:10.07.2026.
గెజిట్ నెం.JN/LA/27/2026 తేది:11.07.2026

ఈ దిగువ నిర్దిష్ట పరచిన జనగాం జిల్లా పాలకుర్తి మండలము ముత్తారం గ్రామములో ఉన్న భూమి మొత్తం విస్తీర్ణం 5.35 గుంటలు దేవాదుల ప్రాజెక్ట్ లో (జె.సి.ఆర్.జి.ఎల్.ఐ.పి) భాగంగా 8 ఆర్ ఆఫ్ 3 ఆర్ ఆఫ్ 7ఎల్ డిస్ట్రిబ్యూటరీ ఆఫ్ నష్కల్ మేన్ కెనాల్ ఆఫ్ నష్కల్ ట్యాంక్ కి మీ 0.000 నుండి కి మీ 0.650 T.E వరకు కెనాల్ నిర్మాణ నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నందుని భావించినందున భూసేకరణ పునరుపాది, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధ మైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 30/2013 లోని సెక్షన్ 11 (1) అనుసరించి ప్రకటన జారి చేయనైనది.
అంతేకాక, పై నీటిపారుదల ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణను న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు పునరావాసం మరియు పునర్నిర్మాణ చట్టం, 2013 లోని అధ్యాయంII (సామాజిక ప్రభావ మదింపు) మరియు అధ్యాయంIII (ఆహార భద్రతకు సంబంధించిన ప్రత్యేక నిబంధనలు) అమలులో నుండి, తెలంగాణ సవరణ చట్టం, 2016 (చట్టం 21 ఆఫ్ 2017) ద్వారా చేర్చబడిన సెక్షన్10A ప్రకారం, జి.ఓ.ఎం.ఎస్. నెం.63, రెవెన్యూ శాఖ, తేదీ: 29.07.2017 ప్రకారం మినహాయించబడినందున, ఈ భూసేకరణకు అధ్యాయంII మరియు అధ్యాయంIII నిబంధనలు వర్తించవు.
ఈ భూసేకరణ కారణంగా మొత్తం కుటుంబాలు శూన్యం (Nil) మాత్రమే నిర్వాసితులయ్యే అవకాశం ఉన్నందున, ప్రభావిత కుటుంబాల పునరావాసం మరియు పునర్నిర్మాణం కొరకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జనగామ గారిని అడ్మినిస్ట్రేటర్‌గా నియమించడమైనది.
అందువల్ల, దిగువ షెడ్యూల్లో పేర్కొన్న జనగాం జిల్లా పాలకుర్తి మండలము ముత్తారం గ్రామములోని సుమారు ఎకరాలు 5.35 గుంటల భూమిని పై ప్రజాప్రయోజనం కొరకు భూసేకరణ చేయుటకు ఈ ద్వారా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయబడుచున్నది.

అనుభందము
8ఆర్ ఆఫ్ 3 ఆర్ ఆఫ్ 7ఎల్ డిస్ట్రిబ్యూటరీ ఆఫ్ నష్కల్ మేన్ కెనాల్ ఆఫ్ నష్కల్ ట్యాంక్
గ్రామము: ముత్తారం మండలం: పాలకుర్తి జిల్లా: జనగాం

| క్రమ సంఖ్య | సర్వే నెంబర్ | టైటిల్ రకం | భూమి రకం మెట్టు /తరి | భూసేకరణ చేయు విస్తీర్ణము | ఆసక్తి కలిగియున్న వ్యక్తుల పేరు మరియు చిరునామ | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 234/1 | లావోని పట్టా | ఖుష్కి | 0.25 | | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| 2 | 234/1 | లావోని పట్టా | ఖుష్కి | 0.28 | | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| 3 | 234/1 | లావోని పట్టా | ఖుష్కి | 0.11 | | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| 4 | 234/1 | లావోని పట్టా | ఖుష్కి | 0.20 | | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| 5 | 234/1 | లావోని పట్టా | ఖుష్కి | 0.27 | | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| 6 | 234/1 | లావోని పట్టా | ఖుష్కి | 0.09 | | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| | | | మొత్తం | 3.00 | | |
| 7 | 291/5 | లావోని పట్టా | ఖుష్కి | 0.11 | | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| | | | మొత్తం | 0.11 | | |
| 8 | 290 | పట్టా | ఖుష్కి | 0.0150 | | |
| 9 | 290 | పట్టా | ఖుష్కి | 0.15 | | |
| 10 | 290 | పట్టా | ఖుష్కి | 0.17 | | |
| | | | మొత్తం | 0.3350 | | |
| 11 | 291/1 | లావోని పట్టా | ఖుష్కి | 0.19 | | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| 12 | 291/1 | లావోని పట్టా | ఖుష్కి | 0.3050 | | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| | | | మొత్తం | 1.0950 | | |
| 13 | 291/4 | లావోని పట్టా | ఖుష్కి | 0.1650 | | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| 14 | 291/4 | లావోని పట్టా | ఖుష్కి | 0.02 | గ్యార మైసయ్య తండ్రి సాయిలు | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| 15 | 291/4 | లావోని పట్టా | ఖుష్కి | 0.0250 | గ్యార మైసయ్య తండ్రి మల్లయ్య | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| | | | మొత్తం | 0.20 | | |
| | | పూర్తి మొత్తం | | 5.35 | | |

వృక్షములు /నిర్మాణములు
గ్రామము: ముత్తారం మండలం:పాలకుర్తి జిల్లా: జనగాం

| వ.నం | సర్వే నం | విస్తీర్ణం | ఆసక్తి కలిగిన వ్యక్తుల పేర్లు మరియూ చిరునామ | వృక్షములు | | నిర్మాణములు | | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | రకము | సంఖ్య | రకము | ప్లీన్త్ ఏరియా/ సంఖ్య | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 234/1 | 0.25 | | పామాయిల్ | 200 | | | |
| 2 | 234/1 | 0.11 | | వేప | 4 | | | |
| | 291/1 | 0.11 | | వేప | 6 | | | |
| | 290 | 0.15 | | వేప | 1 | | | |
| | 291/1 | 0.19 | | తాడి చెట్లు | 20 | | | |

ఇట్టి ప్రాధమిక నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధణ చట్టం, 2013 (నెం. 30/2013)లోని నియమములోని సెక్షన్ 11(1) ప్రకారం సంబందిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారంచెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారిచేయనైనది.

భూమి యెక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, జనగాం మరియు భూ సేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్,యల్.ఎ. ఆర్ &ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యలము వేళలలో తనిఖి చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం /జిల్లా కలెక్టర్, జనగాం గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ యల్.ఎ. ఆర్ &ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూ సేకరణకు సంబదించి సెక్షన్ 12 ప్రకారం పైన తెలిపిన భూములలోని ఎద్దైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కోలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమంతిచ నైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, జనగాం గారి అనుమతి లేకుండా ప్రాధమిక ప్రకటన జారి చేసిన తేది నుండి ఆ ప్రకటణలో ఉపహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు అమ్మకం తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు. భూసేకరణ విషయములో సంబంధింత భూ యజమానులకు ఏమైన అభ్యంతరములున్నయెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్/భూ సేకరణ అధికారి యల్ ఎ. ఆర్ &ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గార్లకు ఇట్టి ప్రకటన జారిచేసిన (60) దినముల లోపల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసియుంది

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ, యల్.ఎ., ఆర్ & ఆర్, యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్ జనగాం
సం/- అదనపు కలెక్టర్ జనగాం
సం/- జిల్లా కలెక్టర్, జనగాం

DIPR RO NO:474-LA/PP/ADVT/PUB/2026-27 తేదీ 12-07-2026


# కాంగ్రెస్ మెడలు వంచి ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయించుకోవాలి

**-ఈ సమస్యను ప్రజా ఉద్యమంగా మలచడానికి అందరం జెండాలు పక్కన పెట్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పై కొట్లాడాలి.**
**-ఫీజు రీయంబర్స్మెంట్ ను పూర్తిగా బంద్ చేసి, విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర సాగుతుంది. దాన్ని అడ్డుకోవాలి.**
**-మూసి ప్రక్షాళనకు, ఫ్యూచర్ సిటీకి లక్షల కోట్లు వస్తాయి. పేద మధ్యతరగతి విద్యార్థులకు ఫీజు రీయాంబర్స్మెంట్ చెల్లించడానికి డబ్బులు లేవా..?**
**-సగానికి పైగా ప్రయివేటు ఇంటర్, డిగ్రీ, ఫార్మా, ఇంజనీరింగ్ కళాశాలలు మూత పడ్డాయ్. 26 వేల ప్రభుత్వ పాఠశాలలను సైతం 4 వేలకు చేస్తాం అంటున్నారు.**
**-పెండింగ్ లో ఉన్న 11,300 కోట్ల ఫీజు రియాక్బర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాను..**
**-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి..**



హన్మకొండ జిల్లా బ్యూరోచీఫ్ జులై 12(విజన్ఆంధ్ర)ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ...కాలేజ్ యాజమాన్యాలు ప్రభుత్వం కు చాలా రకాలుగా వినతులు ఇవ్వటం జరిగింది. చివరికి కోర్టును కూడా కలవటం జరిగిందని,యువకుడు అని ప్రజలు రేవంత్ కు అవకాశం ఇచ్చారు.. కానీ రేవంత్ వీధి రౌడీ లాగా మాట్లాడుతున్నాడు.అని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుల మీదకు తుపాకీ ఎక్కుపెట్టిన వ్యక్తి నేడు ముఖ్యమంత్రి అయ్యాడు. ఇది తెలంగాణ ప్రజల దౌర్భాగ్యంస్వయంగా ముఖ్యమంత్రి హోదాలో ఒక మీటింగ్ లో మా ఉప ముఖ్యమంత్రి ఉన్నాడు ఆయనతో సెటిల్మెంట్ చేసుకొని తీసుకోండని అన్నారు. అంటే కమిషన్ ఇవ్వమని అర్థం కదా? రాష్ట్రం అంబేద్కర్ గారి రాజ్యాంగం ప్రకారం నడవాలి. కానీ, తనను తాను స్వయంగా హిట్లర్ వారసుడినని అభివర్ణించుకున్నాడని,మన ఉమ్మడి జిల్లాలో 12 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.. మన విద్యార్థి సంఘాలు ఎమ్మెల్యేలకు 15 వరకు బకాయిలు ఇవ్వమని వినతిపత్రం లు ఇవ్వాలి..లేదంటే ఇంటి ముందు టెంట్ వేసుకోని ఉద్యమం చేస్తాం అని చెప్పాలన్నారు.పార్టీల రాజకీయాలు పక్కన పెట్టీ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఫీజు రీయంబర్స్మెంట్ సమస్య కేవలం విద్యార్థుల, కళాశాలల యాజమాన్యాల సమస్య మాత్రమే కాదు ఇదొక సామాజిక సమస్య.అని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల్ని విద్యకు దూరం చేసే కుట్ర కాబట్టి దాన్ని అడ్డుకోవాలనే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి సూచనల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసామన్నారు.ఈ వేడుకను చూస్తుంటే బతుకమ్మ లాగా అన్ని పూలు పేర్చి ఒక్కటిగా చేస్తే ఎంత అందంగా ఉంటుందో.. ఆలా అన్ని సంఘాలను, పార్టీలను ఒక్క చోట కలిపిన ఈ రౌండ్ టేబుల్ సమావేశం అంత అందంగా ఉందన్నారు అందరం కలిసి కట్టుగా రియాంబర్స్మెంట్ సంపూర్ణంగా వచ్చేవరకు పోరాటం చేయాలని కోరుకుంటునట్లు,మూసి ప్రక్షాలనకు, ఫ్యూచర్ సిటీకి లక్షల కోట్ల రూపాయలు వస్తాయి. కానీ, పేద, మధ్యతరగతి బిడ్డల చదువులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడానికి డబ్బులు లేవనడం దుర్మార్గంఅని ఎందుకంటే, ఈ ఫీజులు చెల్లిస్తే కమిషన్ రాదు కాబట్టే చెల్లించడం లేదన్నారు.అందాల పోటీలకు, మనవడి కోసం ఫుట్ బాల్ మ్యాచ్ కు, పేపర్ యాడ్ లకు, సభలకు, ప్రత్యేక హెలికాప్టర్ లకు, డిల్లీకి కప్పం కట్టడానికి నిధులు ఉంటాయ్ కానీ ఫీజు రియమెంట్స్మెంట్ కు నిధులు ఉండవా అని ప్రశ్నించారు.వరంగల్ లో రౌండ్ టేబుల్ సమావేశం పెట్టాం కాబట్టి ఇక్కడి అధికార పార్టీ ఎమ్మెల్యేలు 11 మంది దీనిపై స్పందించాలని కోరుకుంటున్నమన్నారు ఈ రౌండ్ టేబుల్ సమావేశం నుండి రాష్ట్ర ప్రభుత్వం అడిగినట్టు ఆగస్టు 15 వరకు అవకాశం ఇద్దాం...అప్పటికి బిల్లులు విడుదల చేయకుంటే, కార్యాచరణ మొదలు పెడదమని అన్ని సంఘాలను ఏకం చేసి రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి ఫీజు రీయింబర్స్మెంట్ సాధిస్తాం. అవసరమైతే రేవంత్ రెడ్డి జూబ్లిహిల్స్ ప్యాలెస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ మీద ఆధారపడి నడిచే మా లాంటి కళాశాలలను అంతం చేయాలనే రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారు.పైగా, ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించమంటే సెటిల్మెంట్ చేసుకుందాం అన్న మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రశ్నిస్తే విజిలెన్స్ ను ఎగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. -జన్ను జకారియా మాట్లాడుతూ...ఇంతమంది ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలను ఏకం చేసి చాలా రోజుల తర్వాత ఉద్యమ గడ్డ వరంగల్లో ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయం. రాకేష్ రెడ్డి దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి అన్నరు. -మంద కుమార్ మాట్లాడుతూ..ఎం ఆర్ పి ఎస్ సామాజిక ఉద్యమాల్లో అందరితో కలిసి పనిచేస్తుంది. మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాలతో ఫీజు రియమెంట్స్మెంట్ పైన భవిష్యత్ లో రాకేష్ రెడ్డి చేసే పోరాటాలతో కలిసి పని చేస్తామని అన్నారు. --వామపక్ష పార్టీల నేతలు మాట్లాడుతూ..చైనా వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలో విద్యను మెరుగుపర్చడానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.రేవంత్ రెడ్డి అయితే ఏకంగా పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులకు ఊతమిస్తున్న ఫీజు రియాంబర్స్మెంట్ పథకాన్ని లేకుండా చేయాలని కుట్ర పన్నడం దుర్మార్గం అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్, మాజీ మినిమం వేజెస్ జాతీయ కమీషనర్ చైర్మన్ జన్ను జకారియా, ఎం ఆర్ పి ఎస్ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిర్నారి శేషు, సి పి ఐ జిల్లా నేత రాజమౌళి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చుక్కయ్య, ఎంపీసీఐ (యూ ) జిల్లా కార్యదర్శి హంసారెడ్డి, సిపిఐ (ఎం ఎల్ ) న్యూ డెమాక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఎం హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మైస ఉపేందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సుకుమార్, మాల మహానాడు జిల్లాధ్యక్షులు శ్రీనివాస్, ప్రయివేటు కళాశాలలు యాజమాన్యాలుఇంజనీరింగ్ కళాశాలల ప్రతినిధి రాథోడ్, డిపిఎస్ విద్యా సంస్థల చైర్మన్ వెంకట్, టీపీడీఎం ఏ తెలంగాణ ప్రయివేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్, వెంకట్, జూనియర్ టీపి జె ఎం ఏ కళాశాలల యాజమాన్యాలు జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, జక్కుల రాజు, శివ కుమార్, సురేష్ అశోక్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, ఆర్టీసీ జేఏసీ చైర్మన్ గంధం సారంగపాణి లు విద్యార్థి సంఘాలు నేతలు బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ ఆరూరి రంజిత్, బి ఆర్ ఎస్ వి కాకతీయ యూనివర్సిటీ సీనియర్ నేతలు డాక్టర్ కొమురయ్య, జెట్టి రాజేందర్, ప్రశాంత్, తిరుపతి, విజయ్, ఏ ఐ ఎస్ ఐ జిల్లా కార్యదర్శి సంతోష్, ఏ ఐ ఎఫ్ డి ఎస్ నాగార్జున, పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, డి ఎస్ యూ ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతాం

## ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



సూర్యాపేట, జూలై 12 :(విజన్ ఆంధ్ర)సూర్యాపేట పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ పాలకవర్గం కంకణబద్ధులై ఉందని ఎఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. 8వ వార్డు కుసుమవారిగూడెం ప్రజల మంచినీటి సమస్యను తీర్చేందుకు ఏర్పాటు చేసిన బోరు మోటారును ప్రారంభించడంతో పాటు 16వ వార్డులో రూ 5లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేసి మాట్లాడారు. కుసుమవారిగూడెం ప్రజలు మంచినీటి సమస్యతో బాధపడుతున్నారని తెలుసుకొని బోరు వేయించి మంచినీటితో గ్రామంలోని ట్యాంకు నింపి మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఒక్కో సమస్యను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్మి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పోతురాజు ఇందుశ్రీ అనిల్, ఎస్.కె.జహీర్, యువజన కాంగ్రెస్ జిల్లా అద్యక్షులు ఎల్మినేటి అభినయ్, కౌన్సిలర్ కొండపల్లి దిలీప్రెడ్డి, చిలుముల సునీల్రెడ్డి, దరావత్ వీరన్ననాయక్, సత్తిరెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణప్రభుత్వము

రెవెన్యూ (భూ సేకరణ) శాఖ

కలెక్టర్,జనగాం గారిప్రాధమికప్రకటన

ఫారం - VI

(చట్టం- 30/2013 లోనిసెక్షన్ 11 (1) సబ్రూల్-1 రూల్19ప్రకారం

కలెక్టర్ ఫైల్. నెం.సి/36/2026 తేదీ: 09.07.2026.

జిల్లా కలెక్టర్, జనగాం ఫైల్. నెం.G2/ 396/2026 తేదీ: 10.07.2026.

జిల్లా కలెక్టర్, జనగాం గెజిట్ నెం.LA/JN/17/2026 తేదీ: 11.07.2026

ఈ దిగువ నిర్దిష్ట పరచిన జనగాం జిల్లా కొడకండ్ల మండలము ఏడునూతుల గ్రామములో ఉన్న భూమి మొత్తం విస్తీర్ణం 4.05 గుంటలు దేవాదుల ప్రాజెక్ట్ లో (జె.సి.ఆర్.జి.ఎల్.ఐ.పి) భాగంగా 11 ఎల్ ఆఫ్ 3 ఆర్ ఆఫ్ 7 ఎల్ డిస్ట్రి బ్యూటరి ఆఫ్ నష్కల్ మెయిన్ కెనాల్ ఆఫ్ నష్కల్ ట్యాంక్ కి.మీ. 0.000 నుండి కి.మీ. 0.750 టి.ఈ వరకు కెనాల్ నిర్మాణం నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నందుని భావించినందున భూసేకరణ పునరుపాది, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధ మైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 30/ 2013 లోని సెక్షన్ 11 (1) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

అంతేకాక, పై నీటిపారుదల ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణను న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు, పునరావాసం మరియు పునర్నిర్మాణ చట్టం, 2013 లోని అధ్యాయంII (సామాజిక ప్రభావ మదింపు) మరియు అధ్యాయంIII (ఆహార భద్రతకు సంబంధించిన ప్రత్యేక నిబంధనలు) అమలులో నుండి, తెలంగాణ సవరణ చట్టం, 2016 (చట్టం 21 ఆఫ్ 2017) ద్వారా చేర్చబడిన సెక్షన్10A ప్రకారం, జి.ఓ.ఎం.ఎస్. నెం.63, రెవెన్యూ శాఖ, తేదీ: 29.07.2017 ప్రకారం మినహాయించబడినందున, ఈ భూసేకరణకు అధ్యాయంII మరియు అధ్యాయంIII నిబంధనలు వర్తించవు.

ఈ భూసేకరణ కారణంగా మొత్తం కుటుంబాలు శూన్యం (Nil) మాత్రమే నిర్వాసితులయ్యే అవకాశం ఉన్నందున, ప్రభావిత కుటుంబాల పునరావాసం మరియు పునర్నిర్మాణం కొరకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జనగామ గారిని అడ్మినిస్ట్రేటర్గా నియమించడమైనది.
అందువల్ల, దిగువ షెడ్యూల్లో పేర్కొన్న జనగాం జిల్లా కొడకండ్ల మండలము ఏడునూతుల గ్రామములోని సుమారు ఎకరాలు 4.05 గుంటల భూమిని పై ప్రజాప్రయోజనం కొరకు భూసేకరణ చేయుటకు ఈ ద్వారా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయబడుచున్నది.

### అనుభందము

11 ఎల్ ఆఫ్ 3 ఆర్ ఆఫ్ 7 ఎల్ డిస్ట్రి బ్యూటరి ఆఫ్ నష్కల్ మెయిన్ కెనాల్ ఆఫ్ నష్కల్ ట్యాంక్

గ్రామము: ఏడునూతుల మండలం: కొడకండ్ల జిల్లా: జనగాం

| క్రమ సంఖ్య | సర్వే నెంబర్ | టైటిల్ రకం | భూమి రకం తరి /మెట్టు | భూసేకరణ విస్తీర్ణము ఎ గుం. | ఆసక్తి కలిగియున్న వ్యక్తుల పేరు మరియు చిరునామ | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 105/1 | బంచ రాయి సర్కారి | ఖుష్కి | 0.35 | పాము సోమలక్ష్మి భర్త సత్యనారాయణ | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| 2 | 105/1 | బంచ రాయి సర్కారి | ఖుష్కి | 0.20 | పెనుగొండ సోమ్మల్లు తండ్రి గోపయ్య | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| 3 | 105/1 | బంచ రాయి సర్కారి | ఖుష్కి | 0.08 | పాము ఉదయ భర్త లక్ష్మి నారాయణ పాము సౌమ్య భర్త సోమ నారాయణ పాము స్వేచ్ఛ భర్త సురేష్ | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| 4 | 105/1 | బంచ రాయి సర్కారి | ఖుష్కి | 0.10 | | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| 5 | 105/1 | బంచ రాయి సర్కారి | ఖుష్కి | 0-05.5 | | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| | | | మొత్తం | 1-38.5 | | |
| 6 | 106 | బంచ రాయి సర్కారి | ఖుష్కి | 0.02 | | |
| | | | మొత్తం | 0.02 | | |
| 7 | రోడ్ | ... | ... | 0.02 | రోడ్ | |
| | | | మొత్తం | 0.02 | | |
| 8 | 153 | పట్ట | ఖుష్కి | 0.16 | గడదాసు పద్మ భర్త సమ్మయ్య | |
| 9 | 153 | పట్ట | ఖుష్కి | 0.05 | | |
| 10 | 153 | పట్ట | ఖుష్కి | 0.06 | గడదాసు పద్మ భర్త సమ్మయ్య | |
| 11 | 153 | పట్ట | ఖుష్కి | 0.01.5 | రోడ్ | |
| | | | మొత్తం | 0-28.5 | | |
| 12 | 152 | పట్ట | ఖుష్కి | 0.07 | బొల్లా దుర్గమ్మ భర్త గోపయ్య | |
| 13 | 152 | పట్ట | ఖుష్కి | 0.02 | బొల్లా రమేష్ తండ్రి సోమయ్య బొల్లా సుధాకర్ తండ్రి సోమయ్య | |
| 14 | 152 | పట్ట | ఖుష్కి | 0.15 | బొల్లా ప్రవీణ్ తండ్రి మురళి | |
| 15 | 152 | పట్ట | ఖుష్కి | 0.005 | చేన్నబోయిన లింగయ్య తండ్రి మల్లయ్య | |
| | | | మొత్తం | 0-24.5 | | |
| 16 | 154 | పోరం బోకు సర్కారి | ఖుష్కి | 0.06.5 | బొల్లా సోమయ్య తండ్రి పెద్ద రామయ్య | సమాచారం పరిశీలించ వలసి వుంది. |
| | | | మొత్తం | 0.06.5 | | |
| 17 | 161 | పట్ట | ఖుష్కి | 0.13 | దొంగారి హరికిషన్ తండ్రి వెంకటనర్సయ్య | |
| 18 | 161 | పట్ట | ఖుష్కి | 0.10 | చేన్నబోయిన మల్లయ్య తండ్రి వెంకటయ్య | |
| | | | మొత్తం | 0.23 | | |
| | | పూర్తి మొత్తం | 4.05 | | | |

### వృక్షములు /నిర్మాణములు

గ్రామము: ఏడునూతుల మండలం: కొడకండ్ల జిల్లా: జనగాం

| వ.నం | సర్వే నం | విస్తీర్ణం | ఆసక్తి కలిగిన వ్యక్తుల పేర్లు మరియూ చిరునామ | వృక్షములు | | నిర్మాణములు | | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | రకము | సంఖ్య | రకము | ప్లీన్త్ ఏరియా/ సంఖ్య | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 105/1 | 0.35 | పాము సోమలక్ష్మి భర్త సత్యనారాయణ | మామిడి వేప నమిలినార | 22 04 03 | - | - | |
| 2 | 105/1 | 0.20 | పెనుగొండ సోమ్మల్లు తండ్రి గోపయ్య | వేప | 02 | - | - | |
| 3 | 106 | 0.02 | | వేప | 01 | - | - | |
| 4 | 153 | 0.16 | గడదాసు పద్మ భర్త సమ్మయ్య | వేప మిలినార | 02 01 | - | - | |
| 5 | 152 | 0.02 | బొల్లా రమేష్ తండ్రి సోమయ్య బొల్లా సుధాకర్ తండ్రి సోమయ్య | - | - | పైప్లైన్ | 01 | |
| 6 | 152 | 0.15 | బొల్లా ప్రవీణ్ తండ్రి మురళి | - | - | పైప్లైన్ | 01 | |
| 7 | 154 | 0.06.5 | బొల్లా సోమయ్య తండ్రి పెద్ద రామయ్య | వేప నెమలినార మోదుగ | 03 07 01 | - | | |
| 8 | 161 | 0.13 | దొంగారి హరికిషన్ తండ్రి వెంకటనర్సయ్య | వేప మామిడి నెమలినార మోదుగ | 01 15 04 01 | | | |

ఇట్టి ప్రాధమిక నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్దణ చట్టం, 2013 (నెం. 30/2013) లోని నియమములోని సెక్షన్ 11(1) ప్రకారం సంబందిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారిచేయనైనది.

భూమి యెక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, జనగాం మరియు భూ సేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, యల్.ఎ. ఆర్ &ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యలము వేళలలో తనిఖి చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం /జిల్లా కలెక్టర్, జనగాం గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ యల్.ఎ. ఆర్ &ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూ సేకరణకు సంబదించి సెక్షన్ 12 ప్రకారం పైన తెలిపిన భూములలోని ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కోలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమంతిచ నైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, జనగాం గారి అనుమతి లేకుండా ప్రాధమిక ప్రకటన జారి చేసిన తేది నుండి ఆ ప్రకటణలో ఉపహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు అమ్మకం తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు. భూసేకరణ విషయములో సంబంధింత భూ యజమానులకు ఏమైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్/భూ సేకరణ అధికారి యల్ ఎ. ఆర్ &ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గార్లకు ఇట్టి ప్రకటన జారిచేసిన (60) దినముల లోపల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసియుంది.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ, యల్.ఎ., ఆర్ & ఆర్, యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్ జనగాం | సం/- అదనపు కలెక్టర్ జనగాం | సం/- జిల్లా కలెక్టర్, జనగాం

DIPR RO NO:467-LA/PP/ADVT/PUB/2026-27 తేదీ 12-07-2026


# బియన్ రెడ్డి నగర్ లో ఆరుద్ర ఆసుపత్రి ప్రారంభోత్సవం

**-ముఖ్య అతిథులుగా హాజరైన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**-జులై 31 వరకు కన్సల్టేషన్ ఫ్రీ, టెస్టులకు 30 శాతం రాయితీ: ఆసుపత్రి చైర్మన్ పి జితేందర్ రెడ్డి**



ఎల్బీనగర్, జులై 12 (విజన్ ఆంధ్ర): వైద్యవృత్తిని వ్యాపార ధోరణితో కాకుండా సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్య సేవలు అందించడానికి ఆసుపత్రి యజమాన్యాలు సామాజిక సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని, ఆరుద్ర ఆసుపత్రి యజమాన్యం సామాన్యులకు కార్పొరేట్ వైద్య సేవలు అందించడానికి ముందుకు రావడంలో భాగంగా బి.యన్ రెడ్డి నగర్ ప్రాంతంలో నూతన ఆసుపత్రికి నెలకొల్పడం ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం శుభ పరిణామని శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్.రెడ్డి నగర్ చౌరస్తా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరుద్ర ఆసుపత్రిని ఎంపీలు ఈటల రాజేందర్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్, ప్రముఖులు తల్లోజీ ఆచారి తదితరులతో కలిసి సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలితో మనిషి మనుగడకు అనేక విపత్తుకర ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని, అందుకు తగ్గట్టుగానే అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం మానవాళి ఆరోగ్య పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆరుద్ర ఆసుపత్రి యజమాన్యం సామాజిక సేవా దృక్పథంతో వైద్యాన్ని వ్యాపారంగా కాకుండా సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్య సేవలు తక్కువ ధరకు అందించాలని వారు సూచించారు. హైదరాబాద్ శివారు ప్రాంత ప్రజలతో పాటు చుట్టుపక్కల జిల్లా నుంచి పెద్ద ఎత్తున వైద్య సేవల కోసం ప్రజలు నిత్యం హైదరాబాదుకు రాకపోకలు సాగిస్తున్న వేళ అత్యాధునిక పరికరాలతో బి.యన్.రెడ్డి నగర్ ప్రాంతంలో ఆరుద్ర ఆసుపత్రి ఏర్పాటు కావడం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం ఆసుపత్రి చైర్మన్ పి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సామాన్య ప్రజలకు సైతం కార్పొరేట్ వైద్య సేవలు అందించడానికి ఆరుద్ర ఆసుపత్రి యజమాన్యం పెద్దల సూచనలు కచ్చితంగా పాటిస్తుందన్నారు. శివారు ప్రాంతాల నుంచి హైదరాబాద్ కు వచ్చే ప్రజలకు మెరుగైనటువంటి వైద్య సేవలు అందించే లక్ష్యంతోనే అత్యాధునిక వైద్య పరికరాలతో ఆరుద్ర ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా జులై 31 వరకు డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు ఉచితంగా, ల్యాబ్ పరీక్షలకు 30 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రత్యేక ప్రతినిధి బృందం ఉపేందర్ రెడ్డి, సునీల్, గణేష్, నవీన్ రెడ్డి, డి వినయ్ కుమార్, మిత్ర బృందం, బిజెపి నేత సామ రంగారెడ్డి. మాజీ కార్పొరేటర్ లు ముద్దగౌని లక్ష్మీప్రసన్న, మొద్దు లచ్చిరెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి రాతనాల సాహిత్య వీణ పుస్తక ఆవిష్కరణ



సూర్యాపేట జూలై 12:(విజన్ ఆంధ్ర)పుస్తకం అమ్మ వంటిదని... ప్రస్తుత సమాజంలో సాహిత్యం, వ్యాసాలు రాసే రచయితలు రావడం శుభ పరిణామమని, రచనలకు సమాజాన్ని, వ్యక్తిత్వాన్ని మార్చే శక్తి ఉందని ప్రొఫెసర్ బెల్లి యాదయ్య కొనియాడారు. కవి రచయిత డాక్టర్ మెంతబోయిన సైదులు రచించిన కోటి రతనాల సాహిత్య వీణ పుస్తకావిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఎస్వీ డిగ్రీ కళాశాల సెమినార్ హాలులో నిర్వహించిన పుస్తకావిష్కరణ సభకు ప్రొఫెసర్ దాశరథుల నర్సయ్యతో కలిసి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తలు మాట్లాడుతూ... కోటి రతనాల సాహిత్య వీణ పుస్తకం.. నేటి యువతను ప్రభావితం చేస్తుందని, వర్ధమాన కవి రచయితలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అభినందించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి అంచెలు అంచెలుగా డాక్టరేట్ సాధించిన మంతబోయిన సైదులు భవిష్యత్తులో సమాజానికి మరిన్ని పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. పుస్తకావిష్కరణ సభలో ప్రొఫెసర్ ఏ పున్నయ్య, మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహమ్మద్ హసేన, తుంగతుర్తి సాహితీ వేదిక అధ్యక్షులు గుండ గాని శ్రీనివాస్, సిహెచ్ రామలింగారెడ్డి, డాక్టర్ ఐ రజిని, రాచకొండ ప్రభాకర్, మెంటబోయిన సింహాద్రి, మేడల రమేష్, మట్టపల్లి శ్రీశైలం, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



సూర్యాపేట జూలై 12:(విజన్ ఆంధ్ర)ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 16వ వార్డులో ఏఆర్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని, 16వ వార్డు కౌన్సిలర్ జహీరు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో కంటి సంబంధిత సమస్యలు చిన్నవారి నుంచి పెద్దవారి వరకు ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన ఇబ్బందులను నివారించవచ్చని సూచించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు కూడా చేస్తారని అన్నారు.ప్రజలు ఇటువంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, చినుముల సునీల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, తూముల సురేష్, ధరావత్ వీరన్న నాయక్, హాస్పిటల్ డాక్టర్స్ బషీర్, డాక్టర్ తేజస్విని, హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎండి పాషా, వాసవి హాస్పటల్ మేనేజ్మెంట్ షేక్ సుభాన్ హాస్పిటల్స్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14న ఒకేషనల్ అప్రెంటిస్ శిక్షణలో చేరుటకు అభ్యర్థులు హాజరు కావాలి

## ఇంటర్మీడియట్ విద్య నోడల్ అధికారి జి. వెంకటరమణ



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జులై 12ఈనెల 14న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బాలుర కళాశాల ప్రాంగణంలోని మహబూబ్ నగర్ ఇంటర్మీడియట్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జరిగే వృత్తి విద్య కోర్సుల అప్రెంటిస్ మేళ కు నాగర్ కర్నూల్ జిల్లాలోని ఒకేషనల్ కోర్సులలో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని నోడల్ అధికారి జి.వెంకటరమణ కోరారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలలో ఒకేషనల్ వివిధ గ్రూపులలో 2023-24, 2024-25, 2025-26 చదివి, ఉత్తీర్ణత పొందిన విద్యార్థులందరూ తప్పనిసరిగా అప్రెంటిస్ మేళాకు హాజరై, అప్రెంటిస్ కోర్సులలో శిక్షణ పొందుటకు చేరాలని ఆయన సూచించారు.మహబూబ్నగర్ ఒకేషనల్ కళాశాలకు ఈనెల 14న ఉదయం 10 గంటల వరకుఅన్నిఒరిజినల్సర్టిఫికెట్లతోపాటు,మూడు సెట్ల జిరాక్స్ కాపీలు, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకొని రావాలని ఆయన సూచించారు. అప్రెంటిస్ మేళాకు వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ ఒకేషనల్ అప్రెంటిస్ లలో చేరే విద్యార్థులు మరిన్ని సలహాలకు ఈ.రవి ప్రకాష్ కళాశాల ప్రిన్సిపాల్ నాగర్ కర్నూల్ సెల్ 94929 92047 లో సంప్రదించాలన్నారు.

# రీయింబర్స్మెంట్ సాధన కోసం 14న కళాశాలల బంద్ ను విజయవంతం చేయాలి

## ఎ బి వి పి జిల్లా కన్వీనర్ నరేష్



నారాయణపేట , జూలై 12 (విజన్ ఆంధ్ర) విద్యార్థుల ఫీజు రియాంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 14 న ఎ బి వి పి రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ కు పిలుపు ఇచ్చినట్లు నారాయణపేట జిల్లా ఎ బి వి పి కన్వీనర్ నరేష్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్,నగర్ కార్యదర్శి సతీష్, చరణ్ రెడ్డి తెలిపారు.వారు ఆదివారం నారాయణపేట లో విలేకరుల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో సుమారు 11వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్లో ఉండటం వల్ల లక్షలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు.విద్యను ప్రాథమిక హక్కుగా, సామా జిక సమానత్వానికి పునాదిగా భావించాల్సిన ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని పక్కనబెట్టి నిర్లక్ష్య వైఖరిని అవలంబి స్తోందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థు లపై ఫీజుల పేరుతో ఒత్తిడి తీసుకువస్తున్నాయని, పరీక్షలకు అనుమతించ కపోవడం, సర్టిఫికెట్లు నిలిపివేయడం వంటి ఘటనలు చోటుచేసు కుంటున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు చదువును కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా రంగానికి ఇచ్చిన హామీలు అమలులో కనిపించడం లేదని ఏబీపీ నాయకులు విమర్శించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల సమస్యల పరిష్కారంలో అవసరమైన చొరవ చూపడంలో విఫలమైందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాలపై ప్రభుత్వంస్పందించకపోవడం ఆందోళనకరమని అన్నారు.రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు నిధుల కొరత, ఖాళీ అధ్యాపక పోస్టులు, సరైన మౌలిక వసతుల లేమి, పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రీయిం బర్స్మెంట్ బకాయిలతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొం టున్నాయని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణ కనిపించక పోవడం వల్ల ఉన్నత విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో విద్యా ర్థులకు ఎన్నో హామీలు ఇచ్చిన ప్రభుత్వం, అధికా రంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. పేద విద్యా ర్థులకు ప్రభుత్వం అందిం చాల్సిన ఆర్థిక సహాయాన్ని ఎత్తివేయాలనే కుట్ర చేయ డం వల్ల వారి చదువులు మధ్యలోనే నిలిచిపోయే ప్రమాదం ఏర్పడిందని అన్నా రు. విద్యార్థుల సమస్యలను కేవలం పరిపాలనా అంశా లుగా కాకుండా రాష్ట్ర భవిష్యత్తుతో ముడిపడి ఉన్న జాతీయ ప్రాధాన్యత అంశాలుగా ప్రభుత్వం పరిగణించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఏబీవీపీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని, ఈ నేపథ్యంలోనే జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్కు పిలుపు నిచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకు లు, విద్యావేత్తలు ఈ బంద్ కు మద్దతు తెలిపి ప్రభు త్వంపైప్రజాస్వామ్యబద్ధమైన ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు.ప్రభుత్వం విద్యార్థుల సహనాన్ని పరీక్షించకుండా వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సమాజంతో కలిసి ఏబీవీపీ మరింత ఉధృత ఉద్యమా లను చేపడుతుందని హెచ్చరించారు.

# సినిమా థియేటర్లలో "ఎస్ఐఆర్" అవగాహన దృశ్యాలు తప్పక ప్రదర్శించాలి

## థియేటర్ యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు



కడప,జూలై 12 (విజన్ ఆంధ్ర)ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని సినిమా థియేటర్లలో ఈ నెల 14 వ తేదీ వరకు ప్రచార దృశ్యాలు, చిత్రాలను తప్పకుండా ప్రదర్శించాలని థియేటర్ యాజమాన్యాలు, అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ ఆదేశాల మేరకు.ఇప్పటికే జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ ద్వారా థియేటర్ యాజమాన్యాలకు అవసరమైన సూచనలు జారీ చేసామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే ఆయా మండలాల పరిధిలోని రెవెన్యూ అధికారులు కూడా సంబంధిత సినిమా థియేటర్ యాజమాన్యాలకు సూచనలుఅందించాలన్నారుప్రతి సినిమా ప్రారంభానికి ముందు, అలాగే విరామ సమయంలో ఈ నెల 14వ తేదీ వరకు తప్పనిసరిగా ఎస్ఐఆర్ అవగాహన దృశ్యాలు నిరంతరాయంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# జూలై 13న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్నివిజయవంతం చేయాలి

**1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్**



హనుమకొండ జిల్లా ప్రతినిధి జులై 12.( విజన్ ఆంధ్ర)జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జూలై 13 (సోమవారం) జిల్లావ్యాప్తంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సంబంధించి వైద్య, విద్య, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి అవసరమైన సూచనలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా మొత్తం 2,08,441 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 1[illegible]2 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అర మాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల వారికి ఒక పూర్తి మాత్ర అందజేయనున్నట్లు తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలు పూర్తిగా సురక్షితమైనవని, వాటివల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని స్పష్టం చేశారు. పిల్లలను నులి పురుగుల బారిన పడకుండా కాపాడేందుకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.నులి పురుగుల సంక్రమణ వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, మలబద్ధకం, వాంతులు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. అంతేకాకుండా చదువుపై ఏకాగ్రత తగ్గడం, తరచూ అనారోగ్యానికి గురికావడం వంటి సమస్యలు కూడా ఎదురవుతాయని పేర్కొన్నారు.నులి పురుగుల సంక్రమణను నివారించేందుకు భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, ఎల్లప్పుడూ చెప్పులు ధరించడం, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను శుభ్రంగా కడిగి వినియోగించడం, వేడి వేడి మరియు పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, సురక్షితమైన తాగునీటిని వినియోగించడం, బహిరంగ మలవిసర్జనకు దూరంగా ఉండడం వంటి పరిశుభ్రత అలవాట్లను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లాలోని 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారి ఆల్బెండజోల్ మాత్రను తప్పనిసరిగా తీసుకునేలా తల్లిదండ్రులు సహకరించి, జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ విజ్ఞప్తి చేశారు.

# స్పెషల్ ఆర్టికల్ అన్ని ఫోటో లు వాడగలరు

## లూపిన్ వరంగల్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

### ముఖ్య అతిథిగా ఇ.వి. శ్రీనివాస్ రావు పాల్గొని రక్తదాతలకు ప్రశంసాపత్రాల ప్రదానం

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 12 ( విజన్ ఆంధ్ర )"పరుగులు ఆరోగ్యం కోసండ రక్తదానం ప్రాణాల కోసం" అనే నినాదంతో లూపిన్ వరంగల్ కమ్యూనిటీ తమ 15వ రన్ పూర్తి చేసుకున్న సందర్భంగా హనుమకొండలోని భారత రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి భారత రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జెన్-జెడ్ యువత ఫిట్‌నెస్‌తో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలి. పరుగులు ఆరోగ్యాన్ని పెంపొందిస్తే, రక్తదానం ప్రాణాలను కాపాడుతుంది. యువత స్వచ్ఛంద రక్తదానం, ఆరోగ్య అవగాహన మరియు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరానికి యువత విశేషంగా స్పందించి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సమాజ సేవే లక్ష్యంగా పలువురు యువకులు ముందుకు వచ్చి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి విశేషంగా సహకరించిన కె. దీపక్ రెడ్డి, ఎం. రాజా విక్రమ్ రెడ్డిలకు లూపిన్ కమ్యూనిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ శిబిరాన్ని లూపిన్ కోర్ టీమ్ సభ్యులు శ్రీకర్ తాటికొండ, విష్‌పాత్ నమోజు, సిద్ధార్థ్ మాతూరి, గోపు సాత్విక్, వంశీ గౌడ్ బొల్లపెల్లి, శేషు ఎంజాల, విశ్వక్ నోముల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ నేహాల్, శృతి, హర్షిణి రెడ్డి, భారత రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రక్తదానం చేసిన ప్రతి దాతకు, కార్యక్రమానికి సహకరించిన వాలంటీర్లు, మిత్రులు, శ్రేయోభిలాషులకు లూపిన్ కమ్యూనిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఫిట్‌నెస్‌తో పాటు సమాజ సేవకు ప్రాధాన్యతనిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని లూపిన్ నిర్వాహకులు తెలిపారు.

## 'మార్పు కోసం జనసేన'

- -కొత్తగూడెం సభతో ఎన్నికల సమరానికి శ్రీకారం
- -గడల శ్రీనివాసరావుకు జనసేన పార్టీ టికెట్
- -గ్యాప్ రాలేదు...గ్యాప్ తీసుకున్నాను - గడల శ్రీనివాస్
- -200 మంది పార్టీలో చేరిక-తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించే పార్టీకే మద్దతు: రామ్ తాళ్లూరి



కొత్తగూడెం బ్యూరో, జూలై 13(విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లోని చుంచుపల్లి మండలంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జనసేన పార్టీ నిర్వహించిన ఆత్మీయ సమావేశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ శ్రేణులు,యువత,మహిళలు,పవన్ కళ్యాణ్ అభిమానులు,వివిధ పార్టీల నుంచి వచ్చిన నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతంపై నాయకత్వం స్పష్టమైన కార్యాచరణను ప్రకటించింది. సమావేశానికి ముందు చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన జనసేన జిల్లా పార్టీ కార్యాలయాన్ని జనసేన జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయం ప్రారంభం అనంతరం కొత్తగూడెం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది కార్యకర్తలు,యువకులు ద్విచక్ర వాహనాలతో పాల్గొని పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీ చేపట్టారు. జనసేన జెండాలు,పవన్ కళ్యాణ్ చిత్రాలతో కూడిన బ్యానర్లు,నినాదాలతో పట్టణమంతా సందడిగా మారింది. ర్యాలీ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన నాయకులు అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం సాధన కోసం జనసేన కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. తదనంతరం శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో జనసేన జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి,రాష్ట్ర ఇన్‌చార్జి శంకర్ గౌడ్, ప్రచార కార్యదర్శి ఆర్.కే. సాగర్,మాజీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు,రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్,బీఆర్ఎస్ తదితర పార్టీలకు చెందిన సుమారు 200 మంది యువకులు,మహిళలు,కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి నాయకులు ఘనంగా ఆహ్వానించారు. కొత్తగా పార్టీలో చేరిన వారు జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. సమావేశంలో మాట్లాడిన మాజీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు భావోద్వేగంగా ప్రసంగించారు. గత కొన్నేళ్లుగా రాజకీయాల్లో కనిపించకపోవడంతో చాలామంది తాను రాజకీయాలకు దూరమయ్యానని భావించారని అన్నారు. అయితే రాజకీయాలకు గ్యాప్ రాలేదని,నీతి,నిజాయితీ,నిబద్ధత కలిగిన నాయకత్వం కోసం తానే స్వచ్ఛందంగా రాజకీయాలకు కొంత విరామం ఇచ్చానని స్పష్టం చేశారు. ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే నాయకుడి కోసం ఎదురు చూశాను. అలాంటి నాయకుడు పవన్ కళ్యాణ్ అని ఆయన రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటం,యువత కోసం తీసుకుంటున్న కార్యక్రమాలు,అవినీతికి వ్యతిరేకంగా ఆయన అవలంబిస్తున్న వైఖరి నన్ను ఆకట్టుకున్నాయి. అందుకే జనసేన పార్టీలో చేరాననీ ప్రజా సేవే నా లక్ష్యం అని కొత్తగూడెం నా స్వస్థలం ఈ ప్రాంత ప్రజలతో నాకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మరింత సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని గడల శ్రీనివాసరావు పేర్కొన్నారు. తెలంగాణలో ప్రస్తుతం ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి అవసరమైందని,ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ తెలంగాణ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జనసేన జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశిస్తే ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తెలంగాణలో సామాజిక న్యాయం సాధించాలంటే రాజకీయ అధికారంలో బీసీలకు సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించే పార్టీకే జనసేన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత ముఖ్యమంత్రి హామీని నెరవేర్చలేదని,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన అనేక హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగం,రైతుల సమస్యలు,యువతకు ఉపాధి అవకాశాల కొరత వంటి అంశాలపై ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్.కే. సాగర్,సినీనటుడు తనీష్ మాట్లాడుతూ,కొత్తగూడెం నియోజకవర్గంలో జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తామని చెప్పారు. ప్రతి గ్రామంలో పార్టీ కమిటీలను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జనసేన జెండాను కొత్తగూడెంలో ఎగురవేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం మాజీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావును కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థిగా ప్రకటిస్తున్నట్లు నాయకులు వెల్లడించారు. ఈ ప్రకటనతో సభా ప్రాంగణం హర్షధ్వానాలతో మారుమోగింది. కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గడల శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు. కార్మిక ప్రాంతంలో డాక్టర్ గడల శ్రీనివాసరావు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని నాయకులు కొనియాడారు. ముఖ్యంగా నిరుద్యోగ యువత కోసం నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా సుమారు 70 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. వైద్య రంగంలోనూ,సామాజిక సేవలోనూ విశేష సేవలు అందించిన వ్యక్తిగా ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని తెలిపారు. రానున్న రోజుల్లో స్థానిక ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ జనసేనను ప్రజల్లోకి తీసుకెళ్తామని నాయకులు స్పష్టం చేశారు. ప్రతి ఎన్నికలోనూ జనసేన అభ్యర్థులను నిలబెట్టి విజయానికి కృషి చేస్తామని,తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్,రాష్ట్ర నాయకులు రాము యాదవ్,ప్రచార కార్యదర్శి ఆర్.కే.సాగర్,టీ. శ్రీనివాసరావు,సినీనటుడు తనీష్, హానీనా,జయశ్రీ,ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మిర్యాల రామకృష్ణ,నరేష్,సాదిక్ తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు,మహిళలు,యువత,పవన్ కళ్యాణ్ అభిమానులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. సభా ప్రాంగణం మొత్తం జనసేన జెండాలు,నినాదాలు,కార్యకర్తల సందడితో రాజకీయ ఉత్సాహాన్ని తలపించింది.

## ప్రజలందరూ SIR లో పాల్గొని తమ ఓటు హక్కుని కాపాడుకోవాలి

### పల్లె.వంశీ కృష్ణ గౌడ్,న్యాయవాది,SIR బీజేపీ దుబ్బాక నియోజకవర్గ సమన్వయ కర్త (BLA 01)



విజన్ ఆంధ్ర దుబ్బాక రిపోర్టర్ దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులో ూ×= ఎన్యూమరేషన్ కార్యక్రమంలో ూ×= బీజేపీ దుబ్బాక నియోజకవర్గ సమన్వయ కర్త (దీూూ 01) పల్లె వంశీకృష్ణ గౌడ్‌లి గారు పాల్గొని ఎన్యుమరేషన్ ఫారం ను దీూూ మారోజు.నాగరాణి కి అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాజ్యాంగం మనకు ఇచ్చిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని, వార్డు స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలన్నా, ప్రభుత్వాలను మార్చాలన్న ఓటుహక్కే సామాన్యుడికి ఆయుధంగా ఉంటుంది, అలాంటి ఆయుధాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడికి ఉంది, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలంటే ూ×= కార్యక్రమంలో పాల్గొని తమ ఇంటికి వచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలను నింపి విధిగా బిఎల్ఓ లకు అందజేయాలని కోరారు, గతంలో ఎన్నిసార్లు ఓటు వేసిన వాళ్ళైనా సరే, ఈ ఫారం నింపి ఇవ్వకపోతే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉన్నందున ప్రజలందరూ ఈ అంశాన్ని సీరియస్గా తీసుకొని దీూూ లకు మరియు దీూూ 02 లకు సహకరించి వివరాలతో నింపిన ఫారాలకు లేటెస్ట్ ఫోటోను జతచేసి ఇవ్వగలరు, ఈనెల 15లోగా తప్పకుండా ప్రతి ఒక్క ఓటరు ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది, ఫారాలు నింపడంలో ఏదైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం ఆధ్వర్యంలో, మరియు పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న హెల్ప్ డెస్క్ లకు వెళ్లి పరిష్కరించుకోగలరు, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 ప్రకారం ఒక వ్యక్తికి ఒకే ఓటు హక్కు ఉండాలి , ఇప్పటివరకు చాలామందికి రెండు చోట్ల లేదా, మూడు చోట్ల ఓటు హక్కు అనేది ఉంది, కానీ ప్రస్తుతం అలా చేయకూడదు, మనకు రెండు చోట్ల ,లేదా ఇంకా ఎక్కువ చోట్ల ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తే,మనకు కావాల్సిన ఒకే చోట మాత్రమే ఫారం నింపి ఇవ్వాల్సి ఉంటుంది, అలా కాకుండా రెండు మూడు చోట్ల ఓటు హక్కు కావాలి అనే అత్యాశతో ఎవరైనా ఆలోచిస్తే చట్టం కఠినంగా శిక్షిస్తుంది, జైలు శిక్ష పడే అవకాశం ఉంది, కావున ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరు....! ూ×= అనగా సమగ్ర ప్రత్యేక సవరణ అనే కార్యక్రమం, కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించే కార్యక్రమం, దీనికి రాజకీయ పార్టీలకి, ప్రభుత్వాలకి సంబంధం లేదు, చాలా ఏళ్లుగా చనిపోయిన వారి ఓట్లు, వలస వెళ్లిన వారి ఓట్లు,పరాయి దేశం వారి ఓట్లు, డబల్ ఓట్లు ఉన్నాయి కాబట్టి ఓటర్ లిస్టును సమగ్రంగా ప్రక్షాళన చేయాలని మాత్రమే ఈ కార్యక్రమం చేపట్టారు, ఎవరి ఓట్లను లక్ష్యంగా చేసుకొని తొలగించాలని ఉద్దేశం ఎన్నికల సంఘానికి గాని, ఏ రాజకీయ పార్టీకి కానీ లేదు, ఈ దేశ పౌరులు కాకుండా పరాయి దేశం నుంచి ఇక్కడకు వచ్చి, ఆధార్ కార్డులు, ఓటర్ కార్డులు సంపాదించుకొని మనల్ని ఇబ్బంది పెట్టే వ్యక్తుల ఓట్లు ఈ కార్యక్రమంలో తొలగించబడతాయి, అలాగే డబల్ ఓట్లు తొలగించబడతాయి, కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు, అపోహలను, అవాస్తవ ప్రచారాలను నమ్మకండి, తప్పకుండా ూ×= కార్యక్రమంలో పాల్గొని ఈ దేశ పౌరులుగా బాధ్యతగా ఉండండి అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు ధోరగొల్ల శ్రీకాంత్ యాదవ్,దీూూ మారోజు.నాగరాణి ,మున్సిపల్ అధికారులు మట్టి దిలీప్ కుమార్, ఆకుల విజయలక్ష్మి మరియు ఇతరులు పాల్గొన్నారు....!

## "రుద్రేశ్వరాలయంలో ఘనంగా మాస శివరాత్రిని పురస్కరించుకొని స్వామివార్ల కళ్యాణోత్సవం

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 12 ( విజన్ ఆంధ్ర) చారిత్రిక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో నిజ జేష్ఠ మాస మాస శివరాత్రి పురస్కరించుకొని అంగరంగ వైభవంగా భక్తుల కోలాహలాల మధ్య సెలవు దినం కావడంతో వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు ప్రాత:కాల నిత్యానిక కార్యక్రమాల అనంతరం ఉత్తిష్ఠ గణపతి ఆరాధన రుద్రేశ్వర స్వామికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం సామూహిక రుద్రాభిషేకములు నిర్వర్తించి నాట్య మండపంలో రుద్రేశ్వరీ రుద్రేశ్వర స్వామివార్లకు మాస కళ్యాణోత్సవం వేదోక్తంగా ఆగమ శాస్త్రానుసారంగా కళ్యాణక్రతువును నిర్వహించడం జరిగినది. పుణ్యాహవాచనం, మండపారాధన,జ్యోతి ప్రజ్వలన,అంకురారోపణ నిర్వహించి స్వామివార్లకు బషీగా ధారణ మహా సంకల్పంతో ఆది దంపతుల కు పాదపూజ చూర్ణిక లగ్నాష్టకముల తో అక్షితారోహణ, పుష్పార్చన,నీరాజన మంత్రపుష్పంలు అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు తలంబ్రాలు అందజేయడం జరిగినది. వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ ఆసిఫాబాద్ నుండి వచ్చినటువంటి వేద పండితుడు వెంకటేశ్వర శర్మ కళ్యాణోత్సవాన్ని శాస్త్రోత్తంగా నిర్వర్తించడం జరిగింది..... ఈ కళ్యాణోత్సవంలో బిజెపి సీనియర్ నాయకులు రావు అమరేందర్ రెడ్డి పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

## ప్రతి గల్లీలో ఎస్ ఐ ఆర్ పై ప్రతి కార్యకర్త క్రియా శీలకంగా పని చేయాలి

### బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ




నారాయణపేట , జూలై 12 (విజన్ ఆంధ్ర)ఎస్ ఐ ఆర్ పూర్తి అయ్యే వరకు ప్రతి కార్యకర్త ప్రతి గల్లీలో క్రియాశీలంగా పని చేసి అర్హుల ఓట్లను సురక్షితం చేయాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ కోరారు. ఆదివారందామరగిద్ద మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు సంజీవ గౌడ్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగురావు మాట్లాడుతూ జూలై 25వ తేదీ వరకు మన పల్లెల్లో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ లిస్ట్ ప్రక్షాళన కార్యక్రమం లో ప్రతి కార్యకర్త పాల్గొనాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఎస్ ఐ ఆర్ లో పాల్గొంటూనే బూత్ స్థాయి నుంచి ఉద్యమాలను నిర్మించాలని పార్టీ భవిష్యత్తు ఉద్యమాలపై ఆధారపడి ఉందన్నారు. అందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. ఉద్యమంతో ప్రజల వెంబడి ఉంటూ రాబోయే ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,జే. ఎ సి వెంకటయ్య,మండల నాయకులు పాల్గొన్నారు.

## వెంచర్ల కోట్ల విరాళాలు... గ్రామాభివృద్ధి మాత్రం శూన్యం..!

### వెంచర్ నిర్వాహకుల నిధులు ఎక్కడికి..? గ్రామస్తుల్లో అనుమానాలు

### గ్రామానికి ప్రత్యక్షంగా అభివృద్ధి పనులే చేయాలని ప్రజల డిమాండ్




కొండాపూర్ జూలై 12 (విజన్ ఆంధ్ర)మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామపంచాయతీ శివారులో గత కొన్నేళ్లుగా వందల ఎకరాల్లో భారీ వెంచర్లు ఏర్పాటు కావడంతో గ్రామానికి గణనీయమైన ఆదాయం వచ్చే అవకాశాలు ఏర్పడ్డాయి. గ్రామ పరిధిలో వెంచర్లు ఉండటంతో గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారంగా వెంచర్ నిర్వాహకులు గత పాలకవర్గాలతో పాటు ప్రస్తుత పాలకవర్గానికి కూడా లక్షల రూపాయల మేర నగదు సహాయం అందించినట్లు గ్రామంలో ప్రచారం జరుగుతోంది. ఆ నిధులు గ్రామాభివృద్ధికి వినియోగించకుండా మాయమవుతున్నాయనే ఆరోపణలు గ్రామస్థుల నుంచి వినిపిస్తున్నాయి. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, దేవాలయాల మరమ్మతులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ స్తంభాలు, వీధి లైట్ల ఏర్పాటు, అంతర్గత రహదారులు, పారిశుద్ధ్య పనులు వంటి మౌలిక సదుపాయాల కోసం వెంచర్ నిర్వాహకులు నిధులు అందించినప్పటికీ గ్రామంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల విలువైన వెంచర్లు గ్రామ శివారులో ఉన్నా గ్రామ ప్రజలకు మాత్రం కనీస సౌకర్యాలు అందడం లేదని విమర్శిస్తున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం వెంచర్ నిర్వాహకుల నుంచి అందిన నిధులకు సంబంధించిన పూర్తి వివరాలను గ్రామసభలో వెల్లడించి, వాటి ఖర్చుపై లెక్కలు ప్రజలకు తెలియజేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల కోసం ఇచ్చిన నిధులు ప్రజలకే ఉపయోగపడాలే గానీ వాటి వినియోగంపై అనుమానాలు తలెత్తే పరిస్థితి ఉండకూడదని అభిప్రాయపడుతున్నారు. ఇకపై వెంచర్ నిర్వాహకులు నగదు రూపంలో కాకుండా గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను నేరుగా చేపట్టడం లేదా వస్తు రూపంలో సదుపాయాలు కల్పించడం ఉత్తమమని గ్రామ పెద్దలు సూచిస్తున్నారు. దీనివల్ల నిధుల వినియోగంలో పారదర్శకత పెరగడంతో పాటు గ్రామానికి నిజమైన ప్రయోజనం చేకూరుతుందని చెబుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి, వెంచర్ నిర్వాహకులు అందించిన నిధుల వివరాలు, వాటి వినియోగంపై పూర్తి సమాచారం సేకరించి, అవసరమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గ్రామాభివృద్ధి పేరుతో వచ్చిన ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే ఖర్చవ్వాలన్నదే గ్రామస్థుల ప్రధాన డిమాండ్.

## శాకాంబరి నవరాత్రి మహోత్సవాలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి ఆహ్వానం



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూలై 12 ( విజన్ ఆంధ్ర ) : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని శ్రీ భద్రకాళి అమ్మవారి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత మరియు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శేషు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా జూలై 15 నుంచి 29 వరకు శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో వైభవంగా నిర్వహించనున్న శాకాంబరి నవరాత్రి మహోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యే కి అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని అందించి ప్రత్యేకంగా ఆహ్వానించారు. మహోత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు. నవరాత్ర ఉత్సవాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున దర్శనం, తాగునీరు, పారిశుద్ధ్యం, క్యూలైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శాకాంబరి నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ భద్రకాళి అమ్మవారి దర్శనం చేసుకుని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని వారు కోరారు.

## ఈనెల 14 న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మంచిర్యాల పర్యటన

### బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్ గౌడ్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 12,(విజన్ ఆంధ్ర)ఈనెల 14 న మంగళవారం రోజున కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగవరపు కిషన్ రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావు మంచిర్యాల జిల్లా పర్యటనకు రానున్నారని భారతీయ జనతా పార్టీ ( బీజేపీ) జిల్లా అధ్యక్షులు నాగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తాడిచర్ల టు కోల్ బ్లాక్ సింగరేణికి కేటాయించిన అనంతరం మొదటిసారి జిల్లాలోని ఎస్ఆర్పి 3 మైన్ ను మధ్యాహ్నం రెండు గంటలకు సందర్శిస్తారన్నారు. అనంతరం మూడు గంటలకు ఎం ఎన్ ఆర్ గార్డెన్లో సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులతో మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. పర్యటనలో వారితోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. కావున జిల్లాలోని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్ఆర్ఐను పారదర్శకంగా చేపట్టాలి

## –జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



ముధోల్:జూలై 12:విజన్ ఆంధ్ర.ముధోల్ మండలంలో ఈనెల 16వ తేదీ వరకు ఎస్ఐఆర్ పూర్తి చేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆదివారం కలెక్టర్ పరిశీలించారు. మండలంలో ఎస్ఐఆర్ కు సంబంధించిన వివరాలను తహసిల్దార్ శ్రీలతను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఈనెల 16 వరకు ఎస్ఐఆర్ ప్రక్రియ ను డిజిటలైజేషన్ తో పూర్తి చేయాలని అన్నారు. ఓటర్ షిఫ్టింగ్, మరణించినవారు, వలస వెళ్లిన వారి ఓటర్లను విచారణ జరిపి తొలగిస్తున్నట్లు ప్రత్యేకంగా గుర్తించి ఆజాబితను ప్రత్యేకంగా తయారు చేయాలని సూచించారు.జాబితాను గ్రామాల్లో ఉన్న ఆయా పార్టీల నాయకుల సమక్షంలో విడుదల చేసి, వారి సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో ఎస్ఐఆర్ ప్రక్రియ మరింత వేగవంతం చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, జిపిఓ లను ఇందుకు ఉపయోగించుకోవాలని తాసిల్దారును కలెక్టర్ ఆదేశించారు కార్యక్రమంలో తరోడ సర్పంచ్ హరిపొద్దిన్ ఆర్ ఐ నారాయణరావు పటేల్, పంచాయతీ కార్యదర్శ, బిఎల్వోలు అర్షియాతబస్సుం తదితరులు, పాల్గొన్నారు

# ఘనంగా రస కూటమి 'సంప్రదాయం' కార్యక్రమం



హైదరాబాద్, జూలై 12 (విజన్ ఆంధ్ర) : సంప్రదాయ కళలను ఆధునిక తరానికి చేరవేయడమే లక్ష్యంగా రస కూటమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలో 'సంప్రదాయం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు సునీల్ సత్యవోలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య అతిధిగా పద్మశ్రీ డా.దీపికా రెడ్డి, డా.దీప్తి దేవరకొండ పాల్గొన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కనకయ్య బృందం(చెక్క బొమ్మలత), మీనయ్య బృందం(యక్షగానం), డా.ఉదయ రేణుగుంట నేతృత్వంలోని సప్తమాత్రే(ముద్గర్ వారియర్స్), శివాంశ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్(భరతనాట్యం), డా.భోగిరి శివ నేతృత్వంలోని ఎన్.సి.కలరి(కలరిపయట్టు), దీపేష్, లక్ష్మణ్, అనన్య, ఉజ్వల్‌ల లైవ్ ఫ్యూజన్ ప్రదర్శనలు ఆకట్టుకున్నట్లు చెప్పారు. తెలంగాణ పర్యాటక శాఖ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రేడియంట్ అవెన్యూస్, ది గోల్డెన్ హంప్, సింగిడి కలెక్టివ్ మద్దతు అందించాయని పేర్కొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్

## –ఓ ఆర్ ఆర్ వడ్డేపల్లి చర్చి నుండి అంబేద్కర్ సర్కిల్

## – సిఐ పిట్టల వెంకన్న




హన్మకొండ బ్యూరో ఛీఫ్ 12 జులై (విజన్ఆంధ్ర)ఔటర్ రింగ్ రోడ్ నుండి వరంగల్ నగరానికి నేరుగా అనుసంధానమయ్యే ప్రధాన రహదారి కావడంతో ఈ మార్గంలో నిత్యం అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ అంతరాయాలను తొలగించి, వాహనాల రాకపోకలను సులభతరం చేయాలనే ఉద్దేశంతో అదనపు డీసీపీ (ట్రాఫిక్ & లా అండ్ ఆర్డర్) రాయల ప్రభాకర్ గారి ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టబడింది.గత రెండు రోజులుగా వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ, కాజీపేట ట్రాఫిక్ సీఐ పిట్టల వెంకన్న ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, డీఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి వడ్డేపల్లి చర్చి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు రహదారికి ఇరువైపులా ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. అలాగే రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న షాపుల నేమ్‌బోర్డులు, సైన్‌బోర్డులను కూడా తొలగించి రహదారిని ట్రాఫిక్‌కు అనుకూలంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ పోలీసులు పట్టణ ప్రజలకు, ముఖ్యంగా షాపు యజమానులకు విజ్ఞప్తి చేస్తున్నది ఏమనగా, వడ్డేపల్లి చర్చి రహదారి రానున్న రోజుల్లో 100 అడుగుల వెడల్పుతో విస్తరించనున్న నేపథ్యంలో రహదారిపై ఎలాంటి నేమ్‌బోర్డులు, సైన్‌బోర్డులు లేదా ఇతర ఆక్రమణలు ఏర్పాటు చేయరాదు. సంబంధిత నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి అని తెలిపారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



వరంగల్, జూలై 12 ( విజన్ ఆంధ్ర ) వరంగల్ తూర్పు నియోజక వర్గశీ పరిధిలోని వరంగల్ లోని కొత్తవాడ,రామన్నపేట ,బ్యాంక్ కాలని, ఖిలా వరంగల్ లోని శంభుని పేట,పడమర కోటలో ఆదివారం నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ సర్వే (ఎస్ఐఆర్)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓలు) పనితీరును పరిశీలించి, ఓటర్ల నుంచి దరఖాస్తులను నిబంధనల ప్రకారం స్వీకరించాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరి వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని బి ఎల్ వో లకు సూచించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని, బీఎల్ఓలకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) వైవి గణేష్, డిబిసిడిఓ పుష్పలత, వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్ ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, సంబంధిత అధికారులు తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వెల్దండ జూలై 12 (విజన్ ఆంధ్ర).మండల కేంద్రంలోని 4 వ వార్డులో ఆదివారం సీసీ రోడ్డు పనులను వార్డు సభ్యులు పాలాడి మల్లీశ్వరి రంగనాథం తో కలసి గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి ఎర్ర శ్రీనివాస్, ఇంచార్జ్ ఎంపీవో గిరి గౌడ్, వార్డు సభ్యులు ముదికొండ కవిత రమేష్, గోసుల కొండయ్య, మసిగుండ్ల వెంకటేష్, పిల్లి దేవేందర్, ఎస్.శేఖర్, గోపి రెడ్డి రఘు రెడ్డి, నాయకులు మల్లేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మెడలు వంచి ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయించుకోవాలి

**ఈ సమస్యను ప్రజా ఉద్యమంగా మలచడానికి అందరం జెండాలు పక్కన పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై కొట్లాడాలి. ఫీజు రీయంబర్స్మెంట్ ను పూర్తిగా బంద్ చేసి, విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర సాగుతుంది. దాన్ని అడ్డుకోవాలి.**

**మూసి ప్రక్షాళనకు, ఫ్యూచర్ సిటీకి లక్షల కోట్లు వస్తాయి. పేద మధ్యతరగతి విద్యార్థులకు ఫీజు రీయాంబర్స్మెంట్ చెల్లించడానికి డబ్బులు లేవా?**



హన్మకొండ జిల్లా ప్రతినిధి 12 (విజన్ ఆంధ్ర)సగానికి పైగా ప్రయివేటు ఇంటర్, డిగ్రీ, ఫార్మా, ఇంజనీరింగ్ కళాశాలలు మూత పడ్డాయ్. 26 వేల ప్రభుత్వ పాఠశాలలను సైతం 4 వేలకు చేస్తాం అంటున్నారు. ఇందుకేనా రేవంత్ రెడ్డికి అధికారం ఇచ్చింది. పెండింగ్ లో ఉన్న 11,300 కోట్ల ఫీజు రియాక్బర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ హరిత హోటల్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ..కాలేజ్ యాజమాన్యాలు ప్రభుత్వం కు చాలా రకాలుగా వినతులు ఇవ్వటం జరిగింది. చివరికి కోర్టును కూడా కలవటం జరిగింది.యువకుడు అని ప్రజలు రేవంత్ కు అవకాశం ఇచ్చారు.. కానీ రేవంత్ వీధి రౌడీ లాగా మాట్లాడుతున్నాడు.తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుల మీదకు తుపాకీ ఎక్కుపెట్టిన వ్యక్తి నేడు ముఖ్యమంత్రి అయ్యాడు. ఇది తెలంగాణ ప్రజల దౌర్భాగ్యం.స్వయంగా ముఖ్యమంత్రి హోదాలో ఒక మీటింగ్ లో మా ఉప ముఖ్యమంత్రి ఉన్నాడు ఆయనతో సెటిల్మెంట్ చేసుకొని తీసుకోండని అన్నారు. అంటే కమిషన్ ఇవ్వమని అర్థం కదా? రాష్ట్రం అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం నడవాలి. కానీ, తనను తాను స్వయంగా హిట్లర్ వారసుడినని అభివర్ణించుకున్నాడు.మన ఉమ్మడి జిల్లాలో 12 మంది ఎమ్మెల్యే లు ఉన్నారు.. మన విద్యార్థి సంఘాలు ఎమ్మెల్యే లకు 15 వరకు బకాయిలు ఇవ్వమని వినతిపత్రం లు ఇవ్వాలి లేదంటే ఇంటి ముందు టెంట్ వేసుకోని ఉద్యమం చేస్తాం అని చెప్పాలి.పార్టీల రాజకీయాలు పక్కన పెట్టి రాష్ట్రంలో విద్యా వ్యవస్థను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.నుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ...ఫీజు రీయంబర్స్మెంట్ సమస్య కేవలం విద్యార్థుల, కళాశాలల యాజమాన్యాల సమస్య మాత్రమే కాదు ఇదొక సామాజిక సమస్య. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల్ని విద్యకు దూరం చేసే కుట్ర కాబట్టి దాన్ని అడ్డుకోవాలనే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి సూచనల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసాము. ఈ వేడుకను చూస్తుంటే బతుకమ్మ లాగా అన్ని పూలు పేర్చి ఒక్కటిగా చేస్తే ఎంత అందంగా ఉంటుందో.. ఆలా అన్ని సంఘాలను, పార్టీలను ఒక్క చోట కలిపిన ఈ రౌండ్ టేబుల్ సమావేశం అంత అందంగా ఉంది. అందరం కలిసి కట్టుగా రియాంబర్స్మెంట్ సంపూర్ణంగా వచ్చేవరకు పోరాటం చేయాలని కోరుకుంటున్నాం.మూసి ప్రక్షాలనకు, ఫ్యూచర్ సిటీకి లక్షల కోట్ల రూపాయలు వస్తాయి. కానీ, పేద, మధ్యతరగతి బిడ్డల చదువులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడానికి డబ్బులు లేవనడం దుర్మార్గం.ఎందుకంటే, ఈ ఫీజులు చెల్లిస్తే కమిషన్ రాదు కాబట్టే చెల్లించడం లేదు.అందాల పోటీలకు, మనవడి కోసం ఫుట్ బాల్ మ్యాచ్ కు, పేపర్ యాడ్ లకు, సభలకు, ప్రత్యేక హెలికాప్టర్ లకు, డిల్లీకి కప్పం కట్టడానికి నిధులు ఉంటాయ్ కానీ ఫీజు రియమెంట్స్మెంట్ కు నిధులు ఉండవు.వరంగల్ లో రౌండ్ టేబుల్ సమావేశం పెట్టాం కాబట్టి ఇక్కడి అధికార పార్టీ ఎమ్మెల్యేలు 11 మంది దీనిపై స్పందించాలని కోరుకుంటున్నాం.ఈ రౌండ్ టేబుల్ సమావేశం నుండి రాష్ట్ర ప్రభుత్వం అడిగినట్టు ఆగస్టు 15 వరకు అవకాశం ఇద్దాం...అప్పటికి బిల్లులు విడుదల చేయకుంటే, కార్యాచరణ మొదలు పెడదాం.అన్ని సంఘాలను ఏకం చేసి రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి ఫీజు రీయింబర్స్మెంట్ సాధిస్తాం. అవసరమైతే రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ మీద ఆధారపడి నడిచే మా లాంటి కళాశాలలను అంతం చేయాలనే రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారు.పైగా, ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించమంటే సెటిల్మెంట్ చేసుకుందాం అన్న మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రశ్నిస్తే విజిలెన్స్ ను ఎగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జన్ను జకారియా మాట్లాడుతూ...ఇంతమంది ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలను ఏకం చేసి చాలా రోజుల తర్వాత ఉద్యమ గడ్డ వరంగల్లో ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయం. రాకేష్ రెడ్డి దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి అన్నరు.మంద కుమార్ మాట్లాడుతూ..ఎమ్మార్పీఎస్ సామాజిక ఉద్యమాల్లో అందరితో కలిసి పనిచేస్తుంది. మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో ఫీజు రియమెంట్స్మెంట్ పైన భవిష్యత్ లో రాకేష్ రెడ్డి చేసే పోరాటాలతో కలిసి పని చేస్తామని అన్నారు.వామపక్ష పార్టీల నేతలు మాట్లాడుతూ..చైనా వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలో విద్యను మెరుగుపర్చడానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.రేవంత్ రెడ్డి అయితే ఏకంగా పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులకు ఊతమిస్తున్న ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని లేకుండా చేయాలని కుట్ర పన్నడం దుర్మార్గం అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ సుధీర్ కుమార్, మాజీ మినిమం వేజెస్ జాతీయ కమీషనర్ చైర్మన్ జన్ను జకారియా, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిర్నారి శేషు, సిపిఐ జిల్లా నేత రాజమౌళి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చుక్కయ్య, ఎంసీపీఐ (యూ ) జిల్లా కార్యదర్శి హంసారెడ్డి, సిపిఐ ( ఎమ్మెల్ ) న్యూ డెమాక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఎమ్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మైస ఉపేందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సుకుమార్, మాల మహానాడు జిల్లాధ్యక్షులు శ్రీనివాస్,ప్రయివేటు కళాశాలలు యాజమాన్యాలు ఇంజనీరింగ్ కళాశాలల ప్రతినిధి రాథోడ్, డిపిఎస్ విద్యా సంస్థల చైర్మన్ వెంకట్, టి పి డి ఎం ఏ తెలంగాణ ప్రయివేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్, వెంకట్, జూనియర్ టిపిజెఎంఏ కళాశాలల యాజమాన్యాలు జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, జక్కుల రాజు, శివ కుమార్, సురేష్ , అశోక్ రెడ్డి బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, ఆర్టీసీ జేఏసీ చైర్మన్ గంధం సారంగపాణి లు విద్యార్థి సంఘాలు నేతలు బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ ఆరూరి రంజిత్, బి ఆర్ ఎస్ వి కాకతీయ యూనివర్సిటీ సీనియర్ నేతలు డాక్టర్ కొమురయ్య, జెట్టిరాజేందర్, ప్రశాంత్, తిరుపతి, విజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్, ఏఐఎస్బీఎస్ నాగార్జున, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, డి ఎస్ యు ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై యువత పోరాటాలకు సిద్ధం కావాలి

## జిల్లా కార్యదర్శి దండి సురేష్




ఖమ్మం అర్బన్ 12( విజన్ ఆంధ్ర)రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం గ్రామపంచాయతీలో ఏఐవైఎఫ్ మండల మహాసభను ఆదివారం బానోతు రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మండల మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి దండి సురేష్ మరియు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాన బాల రామకృష్ణ మండల మహాసభలో పాల్గొని ప్రసంగిస్తూ ఉపాధి కల్పనలో పాలకుల నిర్లక్ష్యం వహించారన్నారు.ప్రపంచంలోని 193 దేశాల్లో ఎక్కడా లేని విధంగా భారతదేశంలో అత్యధికంగా 60 శాతం యువశక్తి ఉందని, అయితే ఈ అపారమైన మానవ వనరులను సద్వినియోగం చేసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు.ప్రధాని మోడీ పార్లమెంట్ సాక్షిగా ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, నేటికీ ఆ మాట నిలబెట్టుకోకుండా నిరుద్యోగులను వంచించారని మండిపడ్డారు.శ్రీతెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కానీ అసెంబ్లీ సాక్షిగా లక్షలాది ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీలను గాలికొదిలేశాయని దుయ్యబట్టారు. కేవలం పోలీస్ శాఖలో తప్ప మిగిలిన ఏ శాఖలోనూ ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ శాఖల్లో కేవలం ఉద్యోగ విరమణలు తప్ప, కొత్త నియామకాలు జరిగిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. యువత వ్యసనాల బారిన పడుతున్నన్నారు.ప్రభుత్వాలు యువతను కేవలం తమ ఓటు బ్యాంకు రాజకీయాలకోసం వాడుకుంటున్నాయని ఆరోపించారు. సరైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్లే నేడు నిరుద్యోగ యువత తీవ్ర నిరాశకు లోనై గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు మరియు ఇతర చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల సమాజంలో దొంగతనాలు మానభంగాలు చట్టవ్యతిరేక కార్యకలాపాలు పెరుగుతున్నాయని హెచ్చరించారుఏఐవైఎఫ్ మండల నూతన కమిటీని 16 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కుంచా గోపీచంద్ అధ్యక్షులుగా గుండ్ల అశోక్ వర్కింగ్ కార్యదర్శిగా బానోత్ పవన్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాజేష్ లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం సిపిఐ కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు ఏఐవైఎఫ్ జిల్లా సహాయక కార్యదర్శి చింతల రమేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రావన్ గిరిజన జిల్లా కార్యవర్గ సమితి సభ్యులు బానోతు నాగేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నాదెండ్ల పుల్లయ్య సిపిఐ సీనియర్ నాయకులు బోడ చిన్న నాయక్ జిల్లా నాయకులు కిరణ్ రావెళ్ల సురేష్ మండల నాయకులు బానోతు రవి,గుగులోత్ హరి యువకులు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలు, మైనర్ డ్రైవింగ్‌పై అప్రమత్తంగా ఉండాలి

## రాజోలి ఎస్ఐ కిరణ్ కుమార్



రాజోలి,జులై12(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల పరిధిలోనితూర్పు గార్లపాడు గ్రామంలో ఆదివారం రాజోలి ఎస్ఐ కిరణ్ కుమార్ గ్రామస్తులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పిల్లల భద్రత దృష్ట్యా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

# భక్తుల సౌకర్యాలే లక్ష్యం భీమేశ్వర ఆలయంలో ఈవో ఎల్ రమాదేవి ఆకస్మిక తనిఖీ

వేములవాడ రాజన్న సిరిసిల్ల, జూలై 13 (విజన్ ఆంధ్ర బ్యూరో):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నేపథ్యంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్. రమాదేవి ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ముందుగా ఆలయ ప్రాంగణంలోని టెంకాయలు కొట్టే ప్రాంతాన్ని పరిశీలించిన ఈవో, భక్తుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారా అనే అంశాన్ని ఆరా తీశారు. అనంతరం ఆలయ మైక్ ద్వారా ప్రత్యేక ప్రకటన చేయిస్తూ, టెంకాయలు కొట్టేందుకు లేదా ఇతర సేవల పేరుతో ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే విధుల్లో ఉన్న అధికారులకు లేదా దేవస్థానం కార్యాలయానికి సమాచారం అందించాలని భక్తులకు సూచించారు.కోడె మొక్కులు చెల్లించే భక్తులకు టెండర్‌దారులు విక్రయిస్తున్న పచ్చిగడ్డి, అరటిపండ్ల నాణ్యతను కూడా స్వయంగా పరిశీలించిన ఈవో, నాణ్యమైన వస్తువులనే విక్రయించేలా టెండర్‌దారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.దీపారాధన ప్రాంతాన్ని సందర్శించిన సందర్భంగా భక్తులు వెలిగించే దీపాల్లో సహజ నెయ్యినే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ లేదా రసాయన పదార్థాలు కలిగిన వస్తువులను వినియోగించకుండా చూడాలని ఆలయ సిబ్బందిని ఆదేశించారు.అనంతరం ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం క్యూలైన్లు, సేవా టికెట్ల జారీ విధానం, మొక్కుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. వృద్ధులు, దివ్యాంగులకు అందుతున్న సౌకర్యాలపై భక్తులను నేరుగా అడిగి తెలుసుకుని, అవసరమైన చోట సేవలను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు.భక్తులకు పారదర్శకమైన, నాణ్యమైన సేవలు అందించడమే దేవస్థానం ప్రధాన లక్ష్యమని, ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఈవో ఎల్. రమాదేవి స్పష్టం చేశారు.ఈ తనిఖీలలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ పరిశీలకులు వంశీ మోహన్‌తో పాటు ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టీటీడీకి హైదరాబాద్‌కు చెందిన భక్తుడు రూ.10 లక్షలు విరాళం



తిరుమల : వడ్డీ కాసులవాడు తిరుమల వేంకటేశ్వరస్వామి ఆధ్వర్యంలో కొనసాగుతున్న పలు ట్రస్టుల కు విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్ కు చెందిన కె.వేంకటేశ్వర్లు ఆదివారం టీటీడీ శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టు కు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.తిరుమలలో స్వామివారి అక్టోబర్ నెల దర్శన కోటా విడుదలఏడుకొండలస్వామి వెంకన్న కొలువుదీరిన తిరుమల లో అక్టోబర్ నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలను సంబంధిత అధికారులు వెల్లడించారు. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లయిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ కు సంబంధించిన కోటాను ఈనెల 18న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, ఈ టికెట్లు పొందిన వారు 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయని వివరించారు.

# గుర్తు తెలియని వ్యక్తి దారుణహత్య?!

## –వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 65 సమీపంలో ఘటన



ఎల్బీనగర్, జులై 12 (విజన్ ఆంధ్ర): ఓ గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మృతదేహంపై రక్తపు మరకలు ఉండడంతో పోలీసులు హత్యగా అనుమానిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే... సుమారు (50) సంవత్సరాలు వయసు గల గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన పనామా గోదామ్ సమీపంలో ఉన్న ఏఆర్ టీ థియేటర్ ఎదురుగా, ఎస్ఎస్పీ వీల్ కేర్ షెల్టర్ పక్కన జరిగింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో వనస్థలిపురం పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి వయస్సు 50 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండగా, 5.5 అడుగుల ఎత్తు, చామనచాయ రంగు, తెల్లటి గడ్డం కలిగి ఉన్నాడని పోలీసులు తెలిపారు. మృతుడి తల వెనుక భాగంలో రక్తస్రావంతో కూడిన గాయం ఉన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతుడి గుర్తింపు కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే వనస్థలిపురం పోలీస్ స్టేషన్ నంబర్లు: 8712662280, 8712662300, 8712662637 లను సంప్రదించాలని పోలీసులు సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు కేబుల్ శేఖర్ దంపతులకు శుభాకాంక్షలు



అల్వాల్, జూలై 12,(విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు కేబుల్ శేఖర్ దంపతుల 25 సంవత్సరాల పెళ్లి వార్షికోత్సవ సందర్భంగా వారిని కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలిగా సావిత్రి బాధ్యతలు



వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై12(విజన్ ఆంధ్ర);–వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షురాలిగా ఇస్లావత్ సావిత్రి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియామక పత్రాన్ని అందజేసి, శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి మరింత పాటు పడాలని సూచించారు. ఈ సందర్భంగా ఇస్లావత్ సావిత్రి మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉండి అందరి సహకారంతో పార్టీని ముందుకు తీసుకు వెళ్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, పర్వతగిరి సర్పంచ్ శంకర్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర రావు, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ గౌడుగు భిక్షపతి, చౌటుపల్లి పీఏసీఎస్ చైర్మెన్ గొర్రె దేవేందర్, పర్వతగిరి గ్రామశాఖ అధ్యక్షుడు కుసం రామచంద్రు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల సేవలకు ఘన సత్కారం..

## బదిలీ ఉద్యోగులకు రాజన్న ఆలయంలో ఆత్మీయ వీడ్కోలు



వేములవాడ రాజన్న సిరిసిల్ల, జూలై 12 (విజన్ ఆంధ్ర బ్యూరో):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో గత రెండేళ్లుగా సేవలందించిన బదిలీ ఉద్యోగులకు ఆదివారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుంచి బదిలీపై వచ్చిన 14 మంది ఉద్యోగులను ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి ఎల్. రమాదేవి అధికారికంగా రిలీవ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీ భీమేశ్వర సదన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈవో రమాదేవి ఉద్యోగులను స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, వేములవాడ దేవస్థానంలో రెండేళ్లపాటు అంకితభావంతో సేవలందించిన ప్రతి ఉద్యోగి దేవస్థానం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి, శ్రీ భీమేశ్వర స్వామివారి సేవలో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరికీ దక్కే అదృష్టమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవాస్ఫూర్తితో విధులు నిర్వహించాలని ఆకాంక్షిస్తూ, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి ఉండాలని ఆశీర్వదించారు. తనతో కలిసి పనిచేసిన ఉద్యోగులతో గడిపిన అనుభవాలను ఈవో గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఉద్యోగులు కూడా దేవస్థానంలో పనిచేసిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సహచరులకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డీఈవో నవీన్ కుమార్, ఈఈ రాజేష్, ఆలయ అర్చకులు, వేదపండితులు, దేవస్థానం అధికారులు, ఉద్యోగులు పాల్గొని బదిలీ ఉద్యోగులను ఘనంగా సన్మానించి వారి భవిష్యత్ సేవలకు శుభాకాంక్షలు తెలిపారు.

## సంకెపల్లిలో శ్రీ సాయి ఇండస్ట్రీస్ ప్రారంభం..

### పరిశ్రమలతో గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి: విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రాజన్న సిరిసిల్ల, జూలై 12 (విజన్ ఆంధ్ర బ్యూరో):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి ఇండస్ట్రీస్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. పరిశ్రమ ప్రాంగణంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన రిబ్బన్ కట్ చేసి సంస్థను ప్రారంభించారు. అనంతరం పరిశ్రమలోని ఉత్పత్తి విభాగాలు, ఇతర సౌకర్యాలను పరిశీలించి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటవడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందని అన్నారు. పారిశ్రామిక రంగ విస్తరణతో ప్రాంతీయ అభివృద్ధికి వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. పరిశ్రమలు పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ప్రత్యక్ష, పరోక్షంగా అనేక మందికి ఉపాధి కల్పిస్తాయని, పారిశ్రామిక వేత్తలకు అవసరమైన అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యం



ఇస్తోందని ఆయన తెలిపారు. పరిశ్రమ నిర్వాహకులు స్థానిక యువతకు ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సంస్థను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పరిశ్రమ నిర్వాహకులు, స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 99వ జ్ఞానమాల



జవహర్ నగర్, జూలై12, (విజన్ ఆంధ్ర): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని జవహర్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం 99వ జ్ఞానమాల కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఘన నివాళు లర్పించారు. అనంతరం వారు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్,
సామాజిక సంస్కర్త అని ఆయన సేవలను కొనియాడారు. సామాజిక అసమానతలను తొలగించేందుకు, అణగారిన వర్గాలహక్కుల కోసం అంబేద్కర్, చేసిన కృషి, పోరాటం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో జ్ఞానమాల వంటి
కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని, వచ్చే ఆదివారం 100వ జ్ఞానమాల కావడంతో కరపత్రాన్ని ఆవిష్కరించామని తెలిపారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు అండ: కాంగ్రెస్ నాయకులు

బైంసా :జూలై 12:విజన్ ఆంధ్రముధోల్ మండలంలో నిరుపేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ చేతుల మీదుగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సుమారు 4.12 లక్షల రూపాయల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తోందని మండల కాంగ్రెస్ నాయకులు పలువురు అన్నారు. ఆదివారం నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ చేతుల మీదుగా మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సుమారు 4,12,000 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తుచేశారు. నిరుపేదలకు అత్యంత అవసరమైన పథకాలను అమలుచేసి అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని వెల్లడించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు పాటు



పడుతున్న ప్రభుత్వానికి ప్రజలు వెన్నంటే ఉండాలని కోరారు. ఇట్టి పథకానికి నిధులు అందజేసిన ప్రభుత్వానికి, కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రావుల గంగారెడ్డి, అష్ట గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్, సీనియర్ నాయకులు పతంగే కిషన్, అజీజ్, మండలం లోని ఆయా గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఓటు మీ హక్కు, మీ ఫారం మీ బాధ్యత

## – ఎన్యుమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి బిఎల్వోకు అందించండి. – కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు

వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై12(విజన్ ఆంధ్ర);–వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని అనంతారం గ్రామంలో సర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అనంతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్బరబోయిన రాజు ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ .సర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రత్యేకమైన కౌంటర్ ఏర్పాటు చేసినట్టు చెప్పారుఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. బిఎల్ఏలు పూర్తి సమయాన్ని కేటాయించి ఓటర్ల హక్కులను కాపాడాలనీ పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియలో అర్హులైన ఓటర్లను జాబితాలో చేర్చడం, అనర్హులను తొలగించడం, అవసరమైన మార్పులు, చేర్పులు చేపట్టి ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించే దిశగా కృషి



చేయాలన్నారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని ఎన్యూమరేషన్ ఫారం నింపేలా బూత్ ఏజెంట్లు ప్రజలకు అవగాహన కల్పించి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బూత్ ఏజెంట్లకు సర్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పిట్టల రాజు చెవ్వాల రాజు గొల్లపల్లి హరికృష్ణ పంతంగి రాజు కుక్కదేవేందర్ అబ్బరబోయిన భద్రయ్య పేరువారం దేవేందర్ జీరి పోతుల నరేందర్ బేతి శివకృష్ణ పాలకొండ సాంబరాజు జేరుపోతుల స్వామి ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు కార్యకర్తలు

# ప్రతి ఒక్కరూ సర్‘ కార్యక్రమంలో పాల్గొనాలి: ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, జూలై 12,(విజన్ ఆంధ్ర) : ప్రతి ఒక్కరూ సర్‘ కార్యక్రమంలో పాల్గొని ఫారాలు నింపి ఇవ్వాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ సూచించారు. ఆదివారం బి జె ఆర్ నగర్ లో నిర్వహించిన ‘సర్‘ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురుకి ఏన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీకు ఓటు హక్కు ఉండాలంటే ఈ ఫారాలు నింపి బీఎల్ ఓ లకు తిరిగి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, కిషోర్,సలీం, లఖన్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

## –ఓటరు నమోదు పత్రాలను సంబంధిత అధికారులకు అందజేయాలి
## –తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి



ఎల్బీనగర్, జులై 12 (విజన్ ఆంధ్ర): ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి ఓటర్లు పూర్తిస్థాయిలో సహకరించి, అధికారులు ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాల్లో తమ పూర్తి వివరాలు నమోదు చేసి, తిరిగి బీఎల్వోలకు అందజేసి, ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సార్) కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆదివారం బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ లోని శ్రీసాయిరామ్ కాలనీ, సాహెబ్ నగర్ లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, ఆన్‌లైన్ డిజిటైజేషన్‌పై బూత్ లెవెల్ అధికారులకు పలు సూచనలు చేశారు. బీఎల్వో సూపర్‌వైజర్లు, బీఎల్వోలతో మాట్లాడి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేయాలని చేయాలని ఆదేశించారు. ఓటరు నమోదు కార్యక్రమ పనులను ఈఆర్ఓ, ఏఈఆర్ఓలతో కలిసి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వూ మాట్లాడుతూ... ఓటర్లు బీఎల్వోలు సహకరిస్తూ వివరాలు అందజేయాలని, ఎన్యుమరేషన్ ఫామ్ పూర్తి చేయడంలో సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ లను సంప్రదించాలని సూచించారు. బీల్వోలు ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేయడంతోపాటు ఆ వివరాలను బీఎల్వో యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఓటర్లు పూర్తి చేసిన ఫారాలను సేకరించి, అందులోని వివరాలను యాప్‌లో తప్పిదాలకు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో పొరపాట్లు లేకుండా, పారదర్శకంగా, విశ్వసనీయంగా ఓటరు జాబితాను రూపొందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాస శివరాత్రి వేళ రాజన్న ఆలయంలో ఆధ్యాత్మిక వైభవం



వేములవాడ రాజన్న సిరిసిల్ల, జూలై 12 (విజన్ ఆంధ్ర బ్యూరో):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మాస శివరాత్రి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పరివార దేవతలకు విశేష అర్చనలు, పూజలు నిర్వహించి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం నిర్వహించిన మహా లింగార్చన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో భాగంగా 365 జ్యోతులను వెలిగించి శివనామస్మరణతో భక్తులు పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

# వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున అరెస్టు..

## గుంటూరులో అదుపులోకి తీసుకున్న తెలంగాణ పోలీసులు!

వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరులోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ పోలీసులం అని కుటుంబసభ్యులకు చెప్పారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే నాగార్జున యాదవ్‌ను పోలీసులు తీసుకెళ్లారు. దీనిపై అడగ్గా.. నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇస్తామని పోలీసులు తెలిపారు. కాగా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే నాగార్జున యాదవ్‌ను అరెస్టు చేశారని కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టారు. ఇటీవల ఓ లైవ్ డిబేట్‌లో నాగార్జున యాదవ్ సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి ఒక జొమాటో డెలివరీ బాయ్ అని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక ప్రభుత్వ జీవో చదవడం కూడా రాదని.. కనీసం ఎమ్మెల్యేగా కూడా పనికిరాడని విమర్శించారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.